
వాషింగ్టన్ తెలుగు సమితి
WASHINGTON TELUGU SAMITHI
తెలుగువాణి
శ్రీశార్వరి నామ సంవత్సర
ఉగాది
సంచిక - 2020

# DIAMOND SPONSOR




mayuri

**Mayuri Foods:**
**Indo/Pak/Nepali & European**
**Groceries, Halal Meats & Organic Produce**

**800-874-5593**

**mayuriseattle.com**

| FOODS/GROCERY | CUISINE/RESTAURANTS | BAKERY, CHAAT & SWEETS | CATERING/WEDDINGS |
|---|---|---|---|
| Mayuri Foods - Redmond<br>2560 152nd Ave NE, Suite G<br>Redmond, WA 98052<br>(425) 861-3800 | Mayuri Indian Cuisine- Redmond<br>2115 Bel-Red Road<br>Redmond, WA 98052<br>(425) 641-6753 | Mayuri Bakery<br>2560 152nd Ave NE<br>Suite A<br>Redmond, WA 98052<br>(425) 881-6284 | Serving clients at home or office.<br>Preferred vendor to select area hotel and private event venues. |
| Mayuri Foods - Bothell<br>20611 Bothell Everett Hwy<br>Bothell, WA 98012<br>(425) 483-3000 | Specializing in the exquisite flavors of India<br>Call ahead for take-out orders | Specializing in vegan baked goods and custom wedding cakes | • Custom<br>• Full Service<br>• Pick-up/Drop off |



## విషయసూచిక

# లోపలి పేజీల్లో.....


| | |
|---|---|
| గణపతి ప్రార్థన | 4-4 |
| ముందుమాటలు (బోర్డ్ మెంబర్స్) | 5-9 |
| విజయచరిత్రకు పునాది - ఉగాది | 10-11 |
| భలేమంచి చౌక భేరము | 12-14 |
| బాలవికాసం (ప్రేమ - ద్వేషం) | 15-15 |
| తెలుగు బడి బాలలు | 16-16 |
| కష్టపడితేనే సుఖం వస్తుంది | 17-17 |
| ఆకతాయి శిష్యుడు - అతి తెలివైన గురువు | 18-18 |
| బాలల చిత్రలేఖనం | 19-19 |
| వంటలు | 20-20 |
| పదవినోదం | 21-22 |
| రాశి ఫలాలు | 23-28 |
| వాట్స్ సంబరాల చిత్రమాలికలు | 29-32 |
| చిన్ననాటి సంగతులెన్నో గుర్తుకొచ్చె | 33-33 |
| పేపరు ముక్కలు | 34-36 |
| వాట్స్ సేవా కార్యక్రమాలు | 37-39 |
| వాట్స్ CAMPING 2019 | 40-41 |
| కార్తిక్ పెయింటింగ్స్ | 42-43 |
| పదవినోదం జవాబులు | 44-44 |



## ప్రార్థన :

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం!
ప్రసన్న వదనం ధ్యాయేత్సర్వ విఘ్నోప శాంతయే!!


అగజానన పద్మార్కం గజానన మహర్నిశం !
అనేక దంతం భక్తానాం ఏకదంతముపాస్మహే!!

వక్రతుండ మహాకాయ సూర్యకోటి సమప్రభ!
నిర్విఘ్నం కురుమేదేవ సర్వకార్యేషు సర్వదా!!

మూషికవాహన మోదక హస్త
చామరకర్ణ విలంబిత సూత్ర!
వామనరూప మహేశ్వరపుత్ర
విఘ్న వినాయక పాద నమస్తే!!

గజాననం భూతగణాదిసేవితం
కపిత్త జంబూఫల సారభక్షితం!
ఉమాసుతం శోకవినాశ కారణం
నమామి విగ్నేశ్వర పాద పంకజం!!

సుముఖశ్చై కదందశ్చ కపిరో గజకర్ణిక:
లంబోదరశ్చ వికటో విఘ్నరాజో గణాదిప:!
ధూమకేతు నరాధ్యక్ష: ఫాలచంద్రో గజానన:
వక్రతుండ శూర్పకర్ణో హేరంభ స్కందపూర్వజ:!!



## షకిల్‌బాష పొగాకు

### వాషింగ్టన్ తెలుగు సమితి అధ్యక్షులు

**<u>అధ్యక్షుని పలుకులు :</u>**

ప్రియాతి ప్రియమైన తెలుగు మిత్రులకు, వాషింగ్టన్ నగరంలో నివసిస్తున్న ప్రతి ఒక్క తెలుగు సోదర సోదరీమణులకు ముందుగా పేరు పేరునా హృదయపూర్వక నమస్కారం తెలుపుతూ ఎక్కడో దేశం కాని దేశంలో కూడా మనదేశ సంస్కృతీ సాంప్రదాయాలను గురించి మనకు తెలియజేస్తూ, మనందరినీ ఒకేచోట చేరుస్తూ, మన సంస్కృతీ సాంప్రదాయాలను తెలుసుకోవటానికి, పరిరక్షించుకోవటానికి మన వాషింగ్టన్ తెలుగు సమితి సరైన వేదిక.

ముందుగా వాషింగ్టన్ తెలుగు సమితి సంస్థ తరుపున ప్రతి ఒక్కరికీ శ్రీ శార్వరీ నామ సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ గత 4 సంవత్సరాల పాటుగా (2016) బోర్డు సభ్యుడిగా ఉంటూ వాషింగ్టన్ తెలుగు సమితి చేపట్టిన ఎన్నో స్వచ్ఛంద సేవలలో పాల్గొని మీ అందరి సహాయ సహకారాలతో ఈ నూతన సంవత్సరానికి (2020) ప్రతిష్ఠాత్మకమైన మన "వాషింగ్టన్ తెలుగు సమితి" అధ్యక్ష హోదాను కల్పించినందుకు ముందుగా మీ అందరికీ నా ధన్యవాదములు. అలాగే తెలుగు భాష, సంస్కృతి, సేవకు సంబంధించిన ఎన్నో వినూత్న కార్యక్రమాలు నిర్వహించి, ఎంతో అనుభవమున్న కార్యనిర్వాహక సభ్యుల సలహాలు, సూచనలతో ఉత్సాహవంతులైన కార్యకర్తలు, సభ్యులు మరియు మీ అందరి సహాయ సహకారములతో అందరినీ కలుపుకొని చక్కని సమన్వయముతో 2020 సంవత్సరాన్ని దిగ్విజయంగా పూర్తిచేసి వాషింగ్టన్ తెలుగు సమితిని మరింత ఉన్నత స్థాయికి చేరుస్తానని మాట ఇస్తున్నాను.

అలాగే పూర్వ సమితి అధ్యక్షుల అనుభవాన్ని ఉపయోగించుకొని వారి మార్గదర్శనములో ఈ వాషింగ్టన్ తెలుగు సమితిని ఉజ్వల స్థితికి తీసుకువెళ్ళడానికి నా ప్రయత్నం చేస్తానని తెలియజేస్తున్నాను. అలాగే రాబోయే రోజుల్లో వాట్స్ ఆధ్వర్యంలో మరెన్నో నూతన కార్యక్రమాలను నిర్వహించడానికి సమితి సభ్యులతో కృషి చేస్తానని తెలియజేస్తున్నాను.





ఉ : "ఉ"రకలు వేసే ఉత్సాహంతో సంపూర్ణంగా నిర్వర్తించిన

పా : "పా"త పదవికి వినయంగా వీడ్కోలు తెలుపుతూ

ధ్య : నూతన పదవి బా"ధ్య"త చేపట్టే ముందే

క్షు : "క్షు"ణ్ణంగా ప్రతి విషయాన్ని అవగాహన చేసుకునే

లు : ఉపాధ్యక్షులు మన శ్రీనివాసు"లు"

**శ్రీనివాస అబ్బూరి**

ఉపాధ్యక్షులు

చీకటిని పేరులోనే దాచుకొని నూతన వెలుగులు నింపటానికి విచ్చేస్తున్న మన తెలుగు సంవత్సరం "శార్వరీ నామ సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మన వాషింగ్టన్ తెలుగు సమితి సభ్యులకు, బంధుమిత్రులకు అభినందనలు తెలుపుతూ నూతన ఉపాధ్యక్షులుగా బాధ్యతను సంతోషంగా స్వీకరిస్తూ మీకందరికీ సేవ చేసే అవకాశాన్ని ఆనందంగా అందుకుంటున్నాను. ప్రస్తుత ప్రపంచ సమస్యగా మారిన "కరోన" (కోవిడ్) ప్రభావం వల్ల తెలుగు నూతన సంవత్సరాది వేడుకలు, బ్యాడ్మింటన్ మరియు ఎన్నో సాంస్కృతిక కార్యకలాపాలను ఆరోగ్య భద్రత దృష్ట్యా విరమించుకోవటం జరిగినది. కోవిడ్-19 పట్ల ప్రజలలో అవగాహన కల్పించటానికి మేము అనేక సమాచారాలను సందేశాలను అందించటం జరిగినది. అవన్నీ కార్యాచరణ రూపం దాల్చి పరిస్థితులన్నీ చక్కబడాలని, ఆ తరువాత వాషింగ్టన్ తెలుగు సమితి పూర్వ వైభవాన్ని సంతరించుకుని మీముందుకు రావాలని ఆశిస్తూ..... కోవిడ్ - 19 బాధితులకు అవసరమైన సహాయ సహకారాలను మా వంతు అందించటానికి కృషి చేస్తామని మనవి చేస్తూ...

**ఉప్పెనలా ముంచుకువస్తున్న ఉపద్రవాన్ని ఉపసంహరించే ఉపాయంతో**
**ఈ ఉగాధి సూర్యుడు ఉదయించాలని నా హృదయపూర్వక ఆకాంక్ష.**



**దొడ్డా జయపాల్ రెడ్డి**

సెక్రటరీ

**సెక్రటరీ పలుకులు :**

అందరికీ నమస్సుమాంజలులు, తెలుగు బంధుమిత్రులకు, నాతోటి ప్రవాస భారతీయులకు ముందుగా శార్వరీ నామ ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ తెలుగు వారందరికీ సుపరిచితమైన వాషింగ్టన్ తెలుగు సమితి 2020 సంవత్సరానికి గాను సహాయ కార్యదర్శిగా నా సేవలను అందిస్తున్నానని తెలియజేస్తూ, ఖాళీ సమయములో సేవా తత్పరతతో చేయగలిగిన సహాయం చేస్తూ వాషింగ్టన్ తెలుగు సమితిలో 2010 నుండి వాలంటీర్‌గా సేవలు అందిస్తూ గత 2 సంవత్సరములుగా బోర్డు సభ్యుడిగా ఉంటూ ప్రతి తెలుగు బంధుమిత్రులకు సేవలందిస్తూ ఈ సంవత్సరం నాకు అవకాశమిచ్చిన తెలుగు వారందరికీ నా ధన్యవాదములు.





**జ్యోతి ప్రకాష్**
ట్రెజరర్

## కోశాధికారి పలుకులు :

వాషింగ్టన్ తెలుగు ప్రజలకు మరియు సభ్యులందరికీ నా నమస్కారములు. అందరికీ శార్వరీ నామ సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. నేను గత కొన్ని సంవత్సరములుగా వాషింగ్టన్ తెలుగు సమితిలో సభ్యునిగా వివిధ వేదికలలో సేవా కార్యకర్తగా పనిచేస్తూ 2020 బోర్డు కోశాధికారిగా చేరి నావంతు కృషి చేస్తూ రోజువారి చిన్న వివరాలను సంరక్షిస్తూ, పర్యవేక్షిస్తూ, సంస్థ యొక్క దీర్ఘకాలిక గణాంకాలు (జమలు, ఖర్చులు) మరియు వాషింగ్టన్ తెలుగు సమితి ఖజానా బాధ్యతను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ ఆర్థిక విజయానికి నా శాయాశక్తుల ప్రయత్నిస్తున్నాను. వాషింగ్టన్ తెలుగు సమితి నిర్వహించే ప్రతి కార్యక్రమంలో, సేవలో నావంతు కృషి ఉండేలా నా బాధ్యతను నేను నిర్వహిస్తానని తెలియజేస్తున్నాను.



**ప్రసాద్ రెడ్డి** కల్చరల్ సెక్రటరీ

**కల్చరల్ సెక్రటరీ పలుకులు :** అర్ధరాత్రి అస్తమిస్తున్న అమావాస్య చీకట్లు, వేపపువ్వు వాసనలు, నడివీధుల్లో నూతన వస్త్రాల తళతళలు దివ్య ఆశీస్సుల కోసం దేవలయాల దర్శనాలు, కోకిల కుహు కుహులు, గడప గడపన టి.వి. పంచాంగ శ్రవణాలు, ఇంటింటికి షడ్రుచుల పచ్చడి పంపకాలు, పులిహోర, పిండివంటల గుమగుమలు తీసుకువచ్చే తెలుగుదినం ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరినీ ఒకచోట చేర్చి సంతోషాల కోలాహలం నింపే వాషింగ్టన్ తెలుగు సమితి సభ్యులకు, నాతోటి బంధుమిత్రులకు, ప్రవాస భారతీయులకు ముందుగా శ్రీ శార్వరీ నామ సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ వాషింగ్టన్ తెలుగు సమితిలో వాలంటరీగా నా ప్రయాణం ఆరంభించి వాట్స్ నిర్వహించిన ప్రతి కార్యక్రమంలో నావంతు సహాయ సహకారాలు అందిస్తూ 2018లో వెబ్ మాస్టర్‌గా బాధ్యతను, 2019లో ట్రెజరర్‌గా, 2020లో కల్చరల్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించి తెలుగు బంధువులందరికీ సేవలు అందిస్తూ ఈ అవకాశాన్ని నాకు కల్పించి పలు సేవా కార్యక్రమాలల్లో నన్ను భాగస్వామిగా చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.



**సునీత వులిశెట్టి** లిటరరీ సెక్రటరీ

## సాహిత్య కార్యదర్శి పలుకులు :

**సు ---** సునిశితంగా కార్యక్రమాల నిర్వహణతో

**నీ ---** నీతి కథల తెలుగు తరగతులతో

**త ---** తరతరాలు మన సాహితీ సంబ్రమాలు నింపుతూ

ఈ శార్వరి నామ "యుగ" "ఆది" (ఉగాది) సకల జనులకు సుఖసంతోషాలు, ఆరోగ్య ఐశ్వర్యాలు కలగాలని ఆశిస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్న మీ సాహిత్య కార్యదర్శి సునీత వులిశెట్టి.



**మధు రెడ్డి** వెబ్ మాస్టర్

## వెబ్ మాస్టర్ పలుకులు :

అమెరికాలో ఉన్న ప్రతి ప్రవాస భారతీయులకు ముందుగా శార్వరీ నామ ఉగాధి శుభాకాంక్షలు తెలుపుతూ దేశంకాని దేశంలో కూడా గత 17 సంవత్సరాల నుండి మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ మనందరినీ ఒకచోట చేరుస్తున్నటువంటి వాషింగ్టన్ తెలుగు సమితిలో నేను ఒక సభ్యుడిగా ఉన్నందుకు నేను ఎంతగానో సంతోషిస్తున్నాను. వాషింగ్టన్ తెలుగు సమితి చేస్తున్న కార్యక్రమాలు నన్ను ఎంతగానో స్పూర్తినిచ్చేలా ఉండటం చేత గడిచిన 8 సంవత్సరాలనుండి వాషింగ్టన్ తెలుగు సమితిలో నావంతు సహాయ సహకారాలు అందిస్తున్నాను. అలాగే ఈ సంవత్సరం వెబ్‌మాస్టర్‌గా నాకు ఇచ్చిన ఈ బాధ్యతను బాధ్యతగా నిర్వహిస్తూ వాషింగ్టన్ తెలుగు సమితి నిర్వహించే ప్రతి సేవా సాంస్కృతిక కార్యక్రమంలో నావంతు సహాయ సహకారాలు అందిస్తూ ప్రతి కార్యక్రమం విజయవంతం అవ్వడానికి కృషి చేస్తానని తెలియజేస్తున్నాను.

# DIAMOND SPONSOR




Mahender Alluri

425-241-8181

AlluriRE@gmail.com

www.AlluriRE.com

AlluriRE
All about Real Estate




- Dream House
- Investment Property
- Free Consultations
- Free Estimates

Experienced, Dedicated, Caring Real Estate Broker

Contact Today For Special Offers

Expert in First Time Home Purchase, Luxury Homes, Rental Properties



SKYLINE PROPERTIES, INC.

19515 North Creek Pkwy #214

Bothell, WA 98011

# DIAMOND SPONSOR

## Swagath

INDIAN GROCERIES

**Redmond Store**
18001 NE 76th St
Redmond, WA - 98052
Ph: (425)-202-7990

**Bellevue Store**
14504 NE 20th St
Bellevue, WA - 98007
Ph: (425)-644-3262

## Swagath

VEGETARIAN RESTAURANT

**Restaurant Address**
14504 NE 20th St
Bellevue, WA -98007
Ph: (425)-214-5800

**Catering Specials**
Ph: (425)-214-5800

## Shopforfresh.com

GROCERY DELIVERED WITH LOVE

WHOLESALE PRICES UPTO 35% SAVINGS


FREE AND FAST DELIVERY

FLEXIBLE STORE PICKUPS



# GOLD SPONSORS



### ఉగాది పండుగ సందర్భంగా

# విజయ చరిత్రకు పునాది ఉగాది



**ఉగాది పండుగకు, భారత జాతీయ చరిత్రకు విడదీయలేని సంబంధం ఉన్నది. ఉగాది నాడు ప్రారంభమైన ఎన్నో జాతీయ కార్యాలు భారతజాతిని విజయ తీరాల వైపు నడిపించాయి. ఆ విజయ పరంపర నాటి శ్రీరాముడి నుండి మొన్నటి శాలివాహనుడి వరకు కొనసాగుతూనే ఉంది.**

#### రామ పట్టాభిషేకం :

భారతీయుల దృష్టిలో శ్రీరాముడు ఆదర్శ పాలకుడు, ఆదర్శ సోదరుడు, ఆదర్శ పతి, ఆదర్శ పురుషుడు. భారతీయతే రామునిగా అవతరించిందనే మాట సనాతన సత్యం. నాటి రామరాజ్యం నేటికీ ఆదర్శప్రాయమే. ఇది త్రేతాయుగంలో జరిగిన చరిత్ర. రావణుడు సీతను అపహరించి లంకకు ఎత్తుకుపోయాడు. సీతను వెతుకుతూ రాముడు వానర సైన్యంతో లంకకు చేరుకున్నాడు. రావణుడ్ని వధించాడు. లంక చేరే క్రమంలో ఎదురైన ఎందరో రాక్షసులనూ సంహరించాడు. రాముడు చేపట్టిన ధర్మరక్షణ కార్యం రావణుడి వధతో పూర్తయ్యింది. అధర్మం నశించి ధర్మం నాలుగు పాదాలకూ విస్తరించింది. అందుకే భారతీయులు, ముఖ్యంగా ధర్మరక్షణ కార్యంలో ఉన్నవారు రాముడిని ఆదర్శంగా స్వీకరించారు. భగవానుడిగా భావించారు. ఆయన విజయగాథలను రకరకాలుగా వింటూ పరవశిస్తున్నారు. 'జగమంతా రామమయం' అంటూ మైమరిచిపోతున్నారు. భారతీయులకు అంతటి ఆదర్శ ప్రాయుడైన ఆ శ్రీరామచంద్రుడి పట్టాభిషేకం వైభవంగా జరిగింది ఉగాది నాడే. ఆ సందర్భాన్ని భారతీయులు నేటికీ స్మరిస్తూనే ఉన్నారు. శ్రీరాముని నవరాత్రులను ఉగాదితో ప్రారంభించి, నవమి నాడు సీతారాములకు కళ్యాణం జరిపించి జన్మ ధన్యత పొందుతున్నారు.

#### ధర్మ పట్టాభిషేకం :౨-౨౨

ద్వాపర యుగంలో ధర్మరాజు పట్టాభిషిక్తుడైన రోజు కూడా ఉగాదే. దుర్యోధనుడు, దుశ్శాసనుడు, శకుని, కర్ణుడు వంటి దుష్ట చతుష్టయం చేతిలో ఎన్నో అవమానాలకు గురయ్యారు పాండవులు. చివరకు అడవుల పాలయ్యారు, అజ్ఞాతమూ అనుభవించారు. ఇన్ని బాధలూ భరించిన పాండవులకు సూదిమొన అంతటి భూమి కూడా ఇవ్వనని తీర్మానించాడు దుర్యోధనుడు. సాటి దాయాదులైన తమ పరిస్థితే ఇలా ఉంటే ఇక సామాన్య ప్రజల సంగతి ఏమని చెప్పుకోవాలి? వారెంతటి బాధలను అనుభవిస్తున్నారో! ఇక ఈ అధర్మానికి ముగింపు పలకాలని నిర్ణయించుకున్నాడు ధర్మరాజు. తల్లితోనూ, తమ్ముళ్లతోనూ చర్చించాడు. ధర్మ రక్షణ కొరకే జన్మించిన శ్రీకృష్ణుడు వారికి తోడయ్యాడు. శ్రీకృష్ణుని మార్గదర్శకత్వంలో పాండవులు సంగ్రామానికి సిద్ధమయ్యారు. కళ్లు మూసుకుపోయిన కౌరవులూ సై అన్నారు. కురుక్షేత్రంలో సంగ్రామం మొదలైంది. చివరకు విజయం ధర్మపరులైన పాండవులనే వరించింది. కౌరవుల అధర్మ పాలనతో, యుద్ధంతో కకావికలమైన సమాజానికి శాంతిని అందించి సంక్షేమ బాటలో నడిపించటానికి పాండవులు సన్నద్ధమయ్యారు. పట్టాభిషేకానికి ఉగాదినే మంచి ముహూర్తంగా నిర్ణయించారు. సమాజంలో మళ్లీ ఐక్యత నింపి, శక్తివంతం చేశారు. కలియుగానికి ఆహ్వానం పలికారు.

#### శాలివాహనుడు :

ఇప్పటికి 1941 సంవత్సరాలకు పూర్వంనాటి మాట. భారతసమాజం భోగభాగ్యాలలో మైమరచిపోయింది. రాబోయే ప్రమాదాలను ముందుగానే పసిగట్టి, వాటిపట్ల అప్రమత్తంగా వ్యవహరించే సమాజమే శక్తివంతమై నిరంతరం నిలిచి ఉంటుందనే మాట విస్మరించింది. అనేక రాజ్యాలుగా ముక్కలై, చీలిక పేలికలై ఉంది. అదే అదనుగా భావించి విదేశీయులైన శక్తులు భారతదేశంపై దండెత్తారు. భారతభూమిని ఆక్రమిస్తూ మధ్య భారతంలోకి చొచ్చుకొచ్చారు. వారికి ధర్మం, సంస్కృతీ, సభ్యతలు లేవు. భారతదేశం మీద పడి ఎన్నో అక్రమాలు, అత్యాచారాలు జరిపారు. దాంతో భారత ప్రజలలో నీరసం ఆవహించింది. జడత్వం వ్యాపించింది. ఇక తమకు బానిసత్వమే శరణ్యం అనుకున్నారు. అదుపుతప్పిన తమ భోగభాగ్యాలే తమ ఈ దుస్థితికి కారణం అని గుర్తించారు.

ఊసూరుమన్నారు. అప్పుడు ఆవిర్భవించిన శక్తిపురుషుడు శాలివాహనుడు. మట్టిలా ప్రాణహీనులై, జడులై, చైతన్యం లేని సాధారణ ప్రజలను ఒక్కటిగా చేశాడు. వారిలో ధర్మ నిష్ఠను, ఐక్యతను, పౌరుష పరాక్రమాలను నింపాడు. అలా సమీకరించిన శక్తితో శక్తులను ఓడించాడు. సరిహద్దులకు తరిమికొట్టాడు. దేశాన్ని మళ్లీ ఒక్కటి చేశాడు. ఆ విజయ గాథకు చిహ్నంగా శాలివాహనుడి పట్టాభిషేకం ఉగాది నాడే జరిగింది. నాటినుండి శాలివాహన శకం ప్రారంభమైనది.

**డా. హెడ్గేవార్ :**

అంతటి మహత్తరమైన, పుణ్యప్రదమైన ఉగాది రోజే డాక్టర్ రాష్ట్రీయ స్వయంసేవక సంఘ స్థాపకులైన డా. హెడ్గెవార్ జన్మించారు. వారు జన్మించిన సమయంలో కూడా భారతదేశం సంధియుగంలో ఉండి బానిసత్వంలో మగ్గుతుంది. అదను చూసి భారత రాజ్యాలపై దండెత్తి తమ వశం చేసుకున్న ఆంగ్లేయులు ఇక్కడ పాతుకుపోయారు. భారతీయ బిడ్డలను బానిసలను చేశారు. బానిసత్వంలో మగ్గుతున్న భారతీయ సమాజం ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయింది. విజయాలతో ఉండిన తమ చరిత్రను మరచింది. అనైక్యతతో, అజ్ఞానంతో అశక్తులయ్యారు. ఆ హీనస్థితిలో పుట్టుకొచ్చిన కొందరు నాయకులు మనకి ఆంగ్లేయులే గతి అనేవారు. స్వరాజ్య సాధనకు మార్గమే లేదనేవారు. అంతటి క్లిష్టసమయంలో డా. హెడ్గేవార్ జన్మించారు. రాష్ట్రీయ స్వయంసేవక సంఘాన్ని స్థాపించారు. దేశంలో మరోసారి ఐక్యతను నింపారు.

ఇంతమంది చైతన్య మూర్తులను భారత సమాజానికి అందించిన మహత్తరమైన రోజు ఉగాది. అందుకే ఉగాది పర్వదినానికి భారతీయ చరిత్రలో స్వర్ణపుటలతో లిఖితమైన చరిత్ర ఉన్నది. ఉగాది నాడు ఈ విజయ చరిత్రను కూడా మనం స్మరించుకోవాలి.

**ఉగాది పచ్చడి :**

ఉగాది ముహూర్తం సమాజంలో వ్యాపించిన బానిసత్వమనే రోగాన్ని నయం చేస్తే, ఉగాది పచ్చడి శరీరంలోని రోగాన్ని నిర్మూలిస్తుంది. ఉగాదినాడు వేపపూలతో, కొత్త చింతపండుతో, బెల్లంతో తయారుచేసిన పచ్చడిని తినడం వలన చైత్రం నుండి విపరీతమైన ఎండల తాకిడికి తట్టుకునే శక్తి మన శరీరానికి లభిస్తుంది. వేసవి తర్వాత సంభవించే వాతావరణ మార్పు వలన రాబోయే జలుబు, గొంతునొప్పి, జ్వరం వంటి వాటిని తట్టుకొనే శక్తిని ప్రసాదిస్తుంది. అందుకే మన ఋషులు ఈ షడ్రుచుల మిశ్రమాన్ని పండుగలో భాగంగా చేశారు. అంతేకాదు చేదు, తీపి, వగరు, పులుపు, కారం, ఉప్పు వంటి షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని జీవితంలో ఎదురయ్యే కష్ట సుఖాలలో ముడిపెట్టారు. జీవితం ఎప్పుడూ ఒకేలా ఉండదని ఉగాది పచ్చడిలా కష్టసుఖాలతో మిళితమై ఉంటుందని చెప్పారు. ఉగాది పచ్చడి స్వీకరించిన శరీరం రోగాలకు తట్టుకొని నిలిచినట్టుగా కష్టసుఖాలను అనుభవించిన మనిషి కూడా దృఢంగా తయారైవుతాడని సందేశం ఇచ్చారు.

అందుకే ఉగాది పచ్చడిలో మనిషి – ప్రకృతి వేరు వేరు కావనే సందేశం గోచరిస్తుంది. కష్టాలు వచ్చేది సుఖాల కొరకే అని చెప్పి ధైర్యం ఇస్తుంది. జీవితం పట్ల నమ్మకం కలిగిస్తుంది. అందుకే ఉగాది భారతీయులకు ప్రకృతి పండుగ అయ్యింది.

**కొత్త జీవితం :**

ఉగాదితో ప్రారంభమయ్యే కొత్త సంవత్సరంలో ప్రతివ్యక్తి కొత్త ఆలోచనలతో, ఆశయాలతో అభివృద్ధి పథంలో పయనించాలని కోరుకుంటాడు, గడిచిన సంవత్సరంలో తను పొందలేకపోయిన విజయాలను కొత్త సంవత్సరంలో పొందగలనని ఆశిస్తాడు. రైతులు కొత్త పంటలు సాగుచేయటానికి సిద్ధమైతే విద్యార్థులు నూతన ఉత్సాహంతో కొత్త తరగతిలో అడుగు పెట్టడానికి సిద్ధమవుతారు. పండుగరోజున పూజా కార్యక్రమాలు నిర్వహించి తద్వార పెద్దలు శ్రవణాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తారు. ఆ సంవత్సరంలో వచ్చే కష్టనష్టాలను ఎదుర్కోవడానికి సిద్ధమవుతారు.

ఇలా చారిత్రా?త్మకంగా, సాంస్కృతికంగా, ఆరోగ్యపరంగా ఉగాది హిందూ జీవనంలో ఒక భాగమైన, ఆనందకరమైన పండుగ. ఈ పండుగను వైభవంగా జరుపుకుందాం, నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుదాం.



# భలే మంచి చౌక భేరము

రచన :
సరళ



"ఏమండీ, భోజనం వడ్డించనా? ఆఫీసుకు టైమవుతుంది". వట్టింట్లో నుండి పద్మ కేక విని "వడ్డించు వస్తున్నా" అంటూ వచ్చి పీటమీద కూర్చున్నాడు రమణ. కూర చూసి, ముఖం ముడుచుకుంటూ మళ్ళీ దొండకాయ కూరేనా? పెరట్లో దొండపండు నా కర్మకు వచ్చింది. భార్యను సాగదీస్తూ తినసాగాడు. "సారీ, కూరలు వీధిలోకి రాలేదు. మిమ్మల్నీ, పిల్లల్ని పంపి, సామాను సర్దుకునేసరికి రోజంతా గడిచిపోయింది. కొత్త ఊరు, కొత్త ఇళ్ళు మారడం వల్ల బిజీగా వుంది" అంది పద్మ. అదే చెప్పి అగోరిస్తే నేను రోజు ఆఫీసు నుండి వచ్చేటప్పుడు తెస్తాను కదా అన్నాడు రమణ. పద్మ పొంగిపోతూ మీకు ఇబ్బందవుతుందని చెప్పలేదు. వీలైతే మీ ఆఫీసు నుండి వచ్చేటప్పుడు నాలుగు రోజులకు ఒకసారి కూరలు తెస్తే, మీకే పుణ్యం. అంటూ భర్తను ప్రేమగా చూసింది పద్మ. "చిత్తం" స్కూటర్ స్టార్ట్ చేశాడు రమణ. "మిర్చీ, కరివేపాకు, టమోటాలు, ఉల్లిపాయలు మరిచిపోకండి. కూరలు మీ ఇష్టం" అని నవ్వుతూ భర్తకు "బై" చెప్పింది పద్మ. తనకెంతో టెన్షన్ తగ్గింది, తన భర్తకు తానంటే ఎంత ప్రేమో అని మురిసిపోయింది పద్మ. సాయంత్రం 6 గంటలు అయ్యింది, రమణ వచ్చాడు. ముందు అతనికి వేడివేడి కాఫీ, బిస్కెట్లు ఇచ్చి, కూరల బుట్టలు తెచ్చుకొని, భర్త తెచ్చిన కూరలు బేసిన్లలో కుమ్మరించి వేటికవి విడిగా చేసి చూసిన పద్మకు మతిపోయింది. భర్తవైపు చూసి "ఇవేనా, మొత్తం అన్నీ" అని అడిగింది. జీతాలు అందడానికి వారం రోజులు అయ్యింది. ఇక డబ్బులు అని వేధించక వాటితో పొదుపుగా గడుపు అని అన్నాడు రమణ చిరాగ్గా. "ఇన్ని పచ్చిమిరపకాయలు ఎందుకండీ? అలాగే కూరలు కొన్నాక, కరివేపాకు కొసరు పడేస్తాడు. ??ఉల్లిపాయలు కుళ్లినట్లున్నాయి, టమోటాలు బాగా మెత్తబడిపోయాయి, అయ్యో, డబ్బులన్నీ వృదా" అని ఏడవలేక నీరసంగా నవ్వింది పద్మ. తీరికలేదని ఏడ్చేవని అలసి వస్తున్నా కూడా ఆగి కొన్నాను. రోజూ వాడుతావు కదా, కిలో రూ. 50/-లు, పచ్చిమిర్చి, కరివేపాకు 12 కట్టలు రూ. 50/-లు, విడిగా కట్ట రూ. 5/-లు అందులో రూ. 10/-లు లాభం. ఉల్లిపాయలు మరోరకం కిలో రూ. 60/-లు చెప్పాడు, వానలకు రావటం లేదు, ఇవి మొత్తాన్ని 2 కిలోలు రూ. 80/-లు మనకే రూ. 40/-లు లాభం. టమోటాలు 3 కిలోలు రూ. 30/-లు కు కొన్నా, అందులో మనకు రూ. 15/-లు లాభం అని అరిచాడు రమణ. ఇవి రూ. 210/-లవా? ఈ డబ్బుతో నేను 3 వారాల కూరగాయలు కొనేదానిని. ఇప్పుడు పచ్చిమిరపకాయల కూర వండేదా? కరివేపాకు పప్పా, కూరా, పులుసా ఏమి వండేది? కుళ్ళు ఉల్లిపాయల కూర చేయనా? టమోటాలు ఇవాళ వండితే సగమైనా పనికివస్తాయి, రేపైతే అరకిలో మిగులుతాయి. ఒళ్ళు మండిన పద్మ నిష్టూరంగా అడిగింది. లోపల గతుక్కుమన్న రమణ తేలకుండా, "మంటిపిల్లి అయినా మా పిల్లే గెలవాలి" అన్న దోరణిలో చేతకాకపోతే సరి, మా అమ్మ నెల జీతం రాగానే కూరలు, మిగతా సామాన్లన్నీ ఒకేసారి కొని, మళ్ళీ జీతం వచ్చేవరకు డబ్బు లేకుండా, పొదుపుగా చేసేది సంసారం అని మొదలుపెట్టాడు. మరే, ఇప్పుడు అత్తయ్యగారిని సాక్ష్యం తీసుకురావాలంటే నేను పైకి పోవాలి, దానికి పిల్లలు చిన్నవాళ్ళు. అంతా నా కర్మ, అందుకే నేను ఎన్ని పనులన్నా బజారుకు పోతుంటాను, తనలో తాను గొనుక్కుంటూ పోయింది పద్మ.

పిల్లలు సెలవుల్లో ఎక్కడికైనా తీసుకెళ్ళమని గొడవు చేస్తుంటే ఎన్నోసార్లు పిలుస్తున్నారని పద్మ పిల్లలిద్దరినీ తీసుకొని అన్నయ్య ఇంటికి వచ్చింది. ఆఫీసులో పని ఒత్తిడి వల్ల రమణ రాలేదు. పద్మ, పిల్లల్ని చూస్తూనే మురిసిపోయారు అన్న శంకరు, వదిన గౌరి. నాలుగు రోజులు సినిమాలు, షికార్లల్లో గడిచిపోయాయి. ఒకనాడు భోజనాల వద్ద శంకర్ "దోసకాయ పప్పు, పచ్చడి నాకు ఇష్టం అని తెలిసికూడా ఈమధ్య చేయలేదేం గౌరి" అని అన్నాడు నిష్టూరంగా. సారీ అండీ వీధిలోకి వచ్చినవి బాగుండడం లేదు, ఆటో మీద ప్రత్యేకించి దోసకాయలకు వెళ్ళలేను, వెళ్ళినప్పుడు మంచివి దొరకలేదు" అని అంది.

వెంటేనే అందుకొని పద్మ నిజమే అన్నయ్య ప్రాక్టికల్ ప్రాబ్లమ్స్ మా ఆడవారికే తెలుస్తాయి. మీ మగవారు బైట తిరుగుతున్నా ఇవన్నీ మీ పనులు కాదనుకుంటారు అంది. "సరే ఇవాళ మా ఆఫీసు పిక్నిక్ సామానుకు నేను బజారుకు వెళుతున్నాను, ఏమేమి కావాలో చెప్పు అని ధీమాగా అన్నాడు భార్యకు వరాలిచ్చే ఫోజులో. గౌరి "రెండు గట్టి దోసకాయలు, మామిడిపళ్ళు, తాజాగా ఉన్న లేత కూరగాయలు ఏమైనా తీసుకరండి" అన్నది.

సాయంత్రం వేగంగా వంట పూర్తిచేసి వదినా మరదలు పక్కింటి పేరంటానికి వెళ్ళి వచ్చారు. అప్పుడే ఆఫీసు నుండి వచ్చి లోనికి అడుగుపెడుతున్న శంకర్ చేతిలోని సంచులు పక్కన పెట్టి కూరల వివరాలు చెప్పబోయాడు. "మరేమి తొందరలేదు కాళ్ళు చేతులు కడుక్కు రండి, కాఫీ, టిఫిన్ తెస్తాను" అంటూ వంటింట్లోకి పరిగెత్తి బజ్జీల ప్లేటు, కాఫీతో వచ్చింది. బజ్జీలు అదిరాయి అని తృప్తిగా తిని చేయి కడుక్కొని, "భలే మంచి చౌక భేరము" అని కూనిరాగం తీస్తూ, అన్నీ చౌకగా కొన్నానని మా కొలీగ్స్ జెలసీ ఫీలయ్యారు. నేను వెళ్ళానంటే అంతే మరి! అని స్వాగతం పలుకుతూ కాఫీ కూడా ముగించి "ఇవిగో దోసకాయలు" బస్తా విప్పాడు, అంతవరకూ ఆ బస్తా చూసి బియ్యమనుకున్న గౌరి బేలగా పద్మవైపు చూసింది. నేలమీద 20కి పైనే పెద్ద దోసకాయలు పొరాడుతున్నాయి. "పప్పులోకి ఇన్ని కాయలా?" అన్న భార్యకు ఇదిగో ఇదే గోల, పొద్దుననగా భయటకు పోయిన మగవాడు అంత బిజీలో కూడా, గుర్తుంచుకొని తెచ్చాడు అనే విశ్వాసం ఏ కోశాన కూడా లేదు నీకు? పప్పులో వెయ్యి, పచ్చడి, పులుసు, ఊరగాయ అన్నీ బాగుంటాయి" అని శంకర్ ఉవాచ. "పప్పుకి 2 కాయాలు తెమ్మని చెప్పానుగా" అంది గౌరి.

"అంతా మీరు చెప్పినట్లే చేయాలా? దోసకాయ రూ. 3/-లకు అమ్ముతున్నారు. 24 కాయలు రూ. 40/-లకు తెచ్చాను. మనకు రూ. 32/-లు లాభం. సంపాదించే మగాడికి బాధ్యత, బరువు తెలుస్తాయి. వారానికి 2 సార్లు పప్పు, 2 పచ్చళ్ళు చెయ్యి, దోసకాయ వెయ్యి" అంటూ చిరాకు పడ్డాడు. "మహానుబావా 3 రకాలకు 6 చాలు మిగతా 18 కాయలు ఏమి చేయను? 2 రోజుల్లో దోసపళ్ళు కుళ్ళిపోతాయి, ఎలా మెత్తబడిపోయాయో చూడండి ఇప్పటికే, రేపు రాత్రికి దోసకాయలు కాదు పళ్ళే మిగులుతాయి మీకు ఇదివరకే చాలాసార్లు చెప్పాను. "దోసకాయలు రాళ్ళలా ఉంటేనే తెమ్మని" అంది గౌరి. "సరేలే పొద్దున్నే ఎండలో పడేస్తే రాళ్ళలా అయిపోతాయి. కూరల వాళ్ళు అలాగే నిలువచేస్తారట నేను అక్కడే చూసి అడిగాను" అన్నాడు. ఎండలో వేస్తే 10 నిమిషాల్లో ముగ్గి కంపు కొడతాయి. వదినా ఇంట్లో ఆవాలు ఉంటే ఇవ్వు, గ్రైండర్‌లో వేసి ఆవగుండ చేస్తాను. కారం, సాల్ట్‌పొడరు ఇంట్లో ఉన్నవన్నీ కలిపేసి అర్జంటుగా దోస ఆవకాయ చేస్తే సరి, వాదించి లాభం లేదు అంది పద్మ. "నువ్వు నాదే తప్పు అంటావా?" అని అడిగిన అన్నకు మేము ఇప్పుడు చాలా బిజీ అని చెప్పి వంటింట్లోకి పరుగెత్తింది పద్మ. ఆవగుండ రడీచేసి మరోగంటలో దోస ఆవకాయ వేసారు వదినా మరదలు ఇద్దరూ. కాస్తా గట్టి కాయలు 7 మిగిలాయి. వాటితో 3 సార్లు పప్పు, పచ్చడి, పులుసు వండి చల్లబెట్టారు పద్మ, గౌరి. తలకొట్టేసినట్టు ఫీలయిన శంకర్ పోయిన ప్రిస్టేజ్ ఎలా తెచ్చుకోవడమా అని ఆలోచించసాగాడు. రెండు రోజుల్లో ఎదురుచూస్తున్న ఆదివారం రానే వచ్చింది. భార్య పెట్టిన ఉప్మా, కాఫీ శుభ్రంగా లాగించేసి జేబులో బరువైన పర్సు, చేతిలో సంచులతో 10 గంటలకు కూరగాయల బజారులో ప్రవేశించాడు శంకర్. జనాలు అప్పటికే వచ్చి కొనుక్కొని ఇంటి ముఖం పడుతున్నారు. ఎదురుగా బీరకాయలు పెద్ద పెద్దవి కుప్పగా పోసివున్నాయి. ఆ ప్రక్క సన్నవి, చిన్న బీరకాయల రాశి ఉన్నది. ఎలా ఇచ్చావు బీరకాయలు? అడిగాడు శంకర్ రండి బాబు, పెద్దవి కిలో రూ. 10/-లు, చిన్నవి రూ. 12/-లు ఒకే భేరం అన్నాడు కూరగాయల అతను. శంకర్ తనకి తనని కూరగాయల వాడు దద్దమ్మక్రింద జమకడుతున్నట్లు తోచింది, కాక మరేమిటి? తొక్క తీసేస్తే ఆ చిన్నకాయలో సగానికి సగం నష్టం, అయినా అవే తనకు అంటగడదామని అవే మంచివి అన్నట్లు తనని నమ్మించడానికి చిన్నవి ఎక్కువ చెబుతున్నాడు. తాను ఇలాంటి వారిని బోలేడు మందిని చూశాను, "ఏమయ్యా కూరల నాణ్యం తెలియదనా, చిన్నవి ఎక్కువ చెబుతున్నావు?" అన్నాడు ధాటిగా శంకర్. వెళ్ళవయ్యా బాబు పొద్దున్నే నీతో ఎందుకు గొడవ అన్నాడు కూరల అతను దానితో వీనికి మర్యాద తెలియదనీ ఒళ్ళు మండి గబగబా నడవసాగాడు నాలుగు దుకాణాలు దాటేసరికి బోలేడు కూరలు కనిపించాయి. అతని వద్దకు వెళ్ళి పెద్ద బీరకాయలు చూపి ఏమి బాబు కాయలు లేతవేనా అని అడిగాడు అయ్యా బాబోయ్ వెన్నముద్దలు బాబయ్య కిలో అందరికి రూ. 10/-ల చొప్పున అమ్ముతున్నాను కాని ధర్మప్రభువులు తమరు రూ. 8/-లకే తీసుకోండి. 5 కిలోలు వేయమని సెలవా? అని కూరల మనిషి అడిగాడు. అతడి వినయవిధేతలకు ముచ్చేటేసి "3 కిలోలు మంచివి చూసి ఇవ్వు అన్నాడు. ప్రక్కనే దొండకాయలు, వంకాయలు, బెండకాయలు ఉన్నాయి. శంకర్ వాటివైపు చూడగానే "లేత పింజలండీ కానీ తమకు తెలియనిదేముంది బాబు? బెండ, దొండ రెండూ కూడా రూ. 12/-లు కిలో. వంకాయలు కిలో రూ. 18-ల చొప్పున అమ్ముతాను. అంతకు తక్కవకు ఎవరికైనా అమ్మితే ఆ డబ్బు మొత్తం మీరే తీసుకొందురు గాని అని అన్నాడు ఛాలెంజ్ చేస్తూ. పాపం కాలం కలసిరాక కూరలు అమ్ముతున్నాడు కానీ, మర్యాదస్తుడు, మంచివాడు మనం హుందాగా ప్రవర్తించకపోతే ఇతనుకూడా మనకేమి తెలియదని మొదటతనిలా అందరిముందు తీసిపారేస్తాడు అని తనలో తాను ఆలోచించిన శంకర్, లేతవి, మంచివి చూసి వంకాయలు 3 కిలోలు, బెండ 2 కిలోలు, దొండ 2 కిలోలు

ఇవ్వు అని ఎంచుకోవడానికి కూర్చోబోయాడు. "బాబు సరుకులంతా లేత పువ్వులయ్యా, వర్షానికి నేల బురదగా ఉంది, నేను ఏరి వేస్తానులేండి, మీవంటి వారిని మోసం కళ్ళు పోతాయి బాబాయ్యా? అన్నాడు కూరల మనిషి. "అయ్యో అంత మాట వద్దులే, వేగంగా ఇవ్వు" అన్నాడు శంకర్. కూరలతను నమ్మకంగా త్రాసు చూపి, గుళ్లు చూపి, బీరకాయలు, వంకాయలు, బెండ, దొండ అన్నీ శంకర్ చెప్పిన ప్రకారం తూచి అన్నిట్లో కాస్తా కొసర్లు కూడా వేశాడు. శంకర్ కూరలతని నిజాయితీకి ముగ్దుడైపోయాడు. "ఇదిగో బాబు లెక్క సరిగా చూడు 3 కేజీల బీరకాయలకి రూ. 24/-లు, వంకాయలకి రూ. 45/-లు, బెండ, దొండ 2 కేజీలకు రూ. 48/-లు మొత్తం రూ. 117/-లు అయ్యింది, నేనేమి భేరం ఆడలేదు అన్నాడు. వంద నోటు, ఇరవై నోటూ ఇస్తూ "చిల్లర లేదు బాబు" అన్నాడు. పరువాలేదు అన్నాడు శంకర్. కూరలతను కరివేపాకు, కొత్తిమీర, కాసిన్ని పచ్చిమిర్చి ఫ్రీగా వేశాడు.

మంచి కూరలతను దొరికినందుకు సంబరపడుతూ ఇంటిముఖం పట్టాడు శంకర్. త్రోవలో సోరకాయలు కనిపించేసరికి ఉన్నవాటిలో పెద్ద సోరకాయ ఎంచి తీసుకున్నాడు. ఇల్లు చేరేసరికి మధ్యాహ్నం 12 దాటింది. "ప్రొద్దునే ఎక్కడికి వెళ్లారండీ" అంటూ గౌరి ఎదురొచ్చి చేతిలోని రెండు సంచులను అందుకున్నది. వీధిలో ఎండలో వచ్చిన శంకర్ చన్నీళ్లతో ముఖం కడుక్కొని వచ్చేసరికి ముగ్గురికి వడ్డించిన ప్లేట్లు ఉన్నాయి. శంకర్, గౌరి, పద్మ సరదాగా భోజనాలు చేశారు. పిల్లలు లేరు అని శంకర్ అడిగేసరికి నలుగురు పిల్లలు కలిసి సినిమాకు వెళ్లారని జవాబిచ్చింది గౌరి. భోజనాలు, టేబుల్ క్లీనింగ్ అయ్యాక శంకర్, గౌరి, పద్మ ఇవాళ మంచి కూరగాయలు తెచ్చాను, 3 కిలోల బీరకాయలు, 3 కిలోల వంకాయలు, 2 కిలోల దొండకాయలు, 2 కిలోల బెండకాయలు సోరకాయ కొని తేవడమే కాక ఫ్రీగా కరివేపాకు, కొత్తిమీర, మిర్చి కూడా నేను అడక్కుండానే ఇచ్చాడు. కూరలు సరిగా తూచడమే కాక కొన్ని కూరలు అదనంగా ఇచ్చా090డు, మంచివాడు అన్నాడు. ఈరోజైనా డబ్బుకు ప్రతిఫలంగా మంచి కూరలు దక్కేలా చేయమని దేవున్ని ప్రార్థిస్తూ, కూరగాయలు చూడసాగారు వదిన, మరదలు. గౌరి "ఈ బీరకాయలు 6 వచ్చాయి 3 కిలోలకు, అంటే అర్ధకిలో తూగిందా?" అని ఆశ్చర్యంగా విరిచేసరికి పీచు బీరకాయ నిండా గింజలతో ఉంది. గబాగబా పద్మ మిగతా 5 విరిస్తే అవి అలాగే ఉన్నాయి. వీటితో కూర వండితే మీరు తినగలరా? ఈ ముదురు గింజలతో బీరపాదు వేయొచ్చు. ఈ బీర పీచు పర్సు అల్లడానికి పనికివస్తుంది. కూర మానవమాత్రులు ఎవరూ తినలేరు. విరిగిన బీరకాయలన్నీ చేటలోకి ఎత్తింది గౌరి. బెండకాయ పట్టుకోగానే మహా ముదురు, పెలుసు. ఆశకొద్ది ఓపికగా ఒక్కొక్క కాయ కొనవిరిచి చూశారు. నాలుగోవంతు బెండకాయలు లేతవని ఏరారు. కాని మళ్ళీ అందులో సగంపైగా పుచ్చులు అని పారేశారు. గౌరి చిన్నబోయిన ముఖంతో, "1/4 కిలో బెండకాయలు రూ. 24/-లు కొని పులుసు, సాంబారుకు 2 సార్లు వాడుదాము" అని నిట్టూర్చింది. దొండకాయలు చూస్తున్న పద్మ, "రాత్రికి దొండకాయ చేద్దాం వదినా" అంటూ కత్తిపీట తెచ్చి తరగడం మొదలుపెట్టింది. లోపల పండుగాని కాయ ఒక్కటి లేదు. దొండకాయ లోపల పండురంగు వస్తే కాయ పుల్లగా వుంటుంది మరి. అందుచేత 2 కిలోల్లో సగం పులుసు, బెల్లం వేసి కూర, మిగతా దొండపళ్లతో పచ్చడి చేశారు. సోరకాయ గోరు గిచ్చబోతే దిగడానికి వీల్లేదని మొండికేసి కూర్చొన్నది. రెండు రోజులయ్యాక కూర తరగబోతే కత్తి దిగడానికి వీల్లేదని కత్తి మొరాయించింది, కాని మచ్చిక చేసుకొని సోరకాయ వాడారు. వంకాయలు నల్లని గింజలతో నిండి ఉన్నాయి. పుచ్చినవి, పురుగులవి పారేసిన మిగిలిన వాటితో రెండు కూరలు వండారు. వండిన ప్రతి కూర ముదురనో, గింజలనో లేని వంకలు పెడుతూ భార్యను సాధించే శంకరుడు ఆ వారమంతా కిక్కురుమనకుండా భోజనం చేశాడు. గౌరి, పద్మకు బోలేడు పిండివంటలు చేసి తినిపించడమే కాక వెళ్ళేటప్పుడు ప్యాక్‌చేసి ఇచ్చింది. అలాగే రకరకాల పచ్చళ్ళు తానే స్వయంగా పెట్టినవి, పద్మ పిల్లలు చాలా రుచిగా ఉన్నాయని మెచ్చుకున్నవి కూడా బలవంతంగా ఇచ్చింది. చెల్లెల్ని, పిల్లల్ని మంచి రెస్టారెంటు తీసుకెళ్లి, మంచి విలువైన బహుమతులు కొనిచ్చి కొంత తృప్తి పడ్డాడు శంకర్. పద్మ, పిల్లలు వారి ఊరికి వెళ్ళిపోయిన రాత్రి శంకర్ భార్యతో లాలనగా, "గౌరి, రెండు రోజుల్లో వచ్చే నీ పుట్టినరోజుకు ఏమి కావాలో కోరుకో" అన్నాడు. నిజంగా ఇస్తారా? మాట తప్పరు కదా అన్న గౌరితో దేవుడితోడు అని భార్య చేతిలో చేయి వేశాడు. "మీరు ఎట్టి పరిస్థితుల్లో కూరలు తీసుకరాను అని మాట ఇవ్వండి అదే నాకు పదివేలు" అంది గోముగా. తెల్లబోయిన శంకర్ పక్కున నవ్వి నిచ్చింతగా ఉండు నేను ఒక్కడిని ఎప్పుడు తీసుకరాను, నువ్వు కూడా నాకు ఒక మాట ఇవ్వాలి గౌరి? మనమిద్దరం కలిసి కూరలకు వెళ్దాం, నీవు ఎంచుతుంటే నేను నీ ప్రక్కనే ఉండి, కూరల నాణ్యత, కూరల వాళ్ళ నిజాయితీ గురించి ప్రాక్టికల్‌గా పాఠాలు నేర్చుకుంటాను. సంపాదించేవాడిని నాకు మాత్రం డబ్బు వృదా నచ్చుతుందా? నీతో స్కూటర్‌మీద వచ్చి, నీకు ఆటో వరకు కూరగాయలు మోసుకొని నడిచే బాధలేకుండా చేస్తాను, సరేనా దేవి, అన్నాడు శంకర్ తన తప్పు ఒప్పుకుంటూ అన్నాడు లాలనగా. గౌరి మనసు భర్తపట్ల ప్రేమతో పొంగిపోయింది.

* * * * *

# DIAMOND SPONSOR

SKYLINE
PROPERTIES, INC.

## Tirumala (Venkat) Kotha

**Broker**

**Phone:** 425-205-2135
**Cell:** 425-658-9639
**Fax:** 425-205-2136
English, Telugu, Hindi

# DIAMOND SPONSOR



బాల వికాసం


# ప్రేమ - ద్వేషం



ఒక ఊరిలో ఒక పిల్లవాడు ఉన్నాడు. ఆ పిల్లవాడికి అమ్మ అంటే మహా ఇష్టం, ఆ అమ్మకు కూడా తన పిల్లవాడు అంటే చాలా ఇష్టం. వాడికి ప్రతి విషయం కోపపడకుండా అర్థమయ్యేలా చక్కగా చెబుతుంది. తల్లి దగ్గర ఎంతో గారాబంగా ఆ పిల్లవాడి అల్లరి కాస్తా పెరిగింది. తల్లి కోప్పడింది. అంతే పిల్లవాడికి తన తల్లిపై మహా కోపం వచ్చింది. వెంటనే "నువ్వంటే నాకు అస్సలు ఇష్టం లేదు" అని కోపంగా అనేసి తల్లిపై అలిగి బయటకు వెళ్లిపోయాడు. అలా ఊరిలో చాలా దూరం నడిచి ఒక లోయలోకి వెళ్ళాడు. అక్కడ కూడా తన తల్లిపై కోపం చల్లారక "నువ్వంటే నాకు అస్సలు ఇష్టం లేదు" అన్నాడు. విచిత్రంగా లోయలోనుండి ఎవరో అరిచారు. "నువ్వంటే నాకు అస్సలు ఇష్టం లేదు అని" పిల్లాడు తడబడ్డాడు. మళ్లీ అలాగే అరిచాడు, లోయలోనుండి మళ్లీ అలాగే వినిపించింది. పిల్లాడు భయపడ్డాడు.

వెంటనే తల్లి గుర్తుకు వచ్చి ఆమె వద్దకు పరిగెత్తాడు. తన కోసం ఆత్రంగా ఎదురుచూస్తున్న తల్లిని ఒక్కసారిగా వాటేసుకొని, లోయలో జరిగిన విషయం చెబుతూ, లోయలో రాక్షసుడు ఉన్నాడని, తనని ఇష్టం లేదంటూ బెదిరిస్తున్నాడని భయంగా చెప్పాడు. తల్లికి విషయం అర్థమయ్యింది. అది లోయలో వెలువడిన ప్రతిధ్వని అని తెలుసుకుంది. పిల్లాడితో ఈసారి "నువ్వంటే నాకెంతో ఇష్టం" అని అను అప్పుడు లోయలోని రాక్షసుడు ఏమంటాడో చూడు అని చెప్పింది. పిల్లవాడు లోయవద్దకు వెళ్ళి తల్లి చెప్పినట్లుగా "నువ్వంటే నాకెంతో ఇష్టం అని అరిచాడు. లోయలోనుండి అదే శబ్ధం ఇంకా గట్టిగా వినిపించింది. పిల్లాడు మళ్లీ అలాగే అన్నాడు లోయలోనుండి కూడా మళ్ళీ అలాగే వినిపించింది. ఈసారి పిల్లవాడు సంతోషంగా తల్లి వద్దకు వెళ్ళి జరిగింది చెప్పి చాలా సంబరపడ్డాడు. లోయలోనున్నది రాక్షసుడు కాదని తనని ఇష్టపడే స్నేహితుడు అన్నాడు.

అప్పుడు తల్లి పిల్లవాడికి గోరుముద్దలు తినిపిస్తూ ఇలా చెప్పింపి – 'చూడు బాబు మనం ఎలా ప్రవర్తిస్తే ఎదుటివాళ్ళు కూడా మనపట్ల అలాగే ప్రవర్తిస్తారు. తోటి సమాజం పట్ల మనం ఏ భావనతో ఉంటామో మనపట్ల సమాజం కూడా అటువంటి భావనతోనే ఉంటుంది. మనం ద్వేషిస్తే ద్వేషిస్తారు, ప్రేమిస్తే ప్రేమిస్తారు అంది; పిల్లవాడికి విషయం అర్థమయ్యింది. ఎవ్వరినీ ద్వేషించకూడదు అని, ప్రేమం, స్నేహం అందించాలని.



# తెలుగు బడి బాలలు

ధృవ తెలుగు బడి:

నేను తెలుగును, తెలుగు బడిలో నేర్చుకుంటున్నాను. నేను ఇప్పుడు లెవల్ 1లో ఉన్నాను. నాకు బాగా నచ్చుతోంది. నేను కొంచెం తెలుగులో మాట్లాడుతున్నాను. నా ఫ్యామిలీ గర్వంగా ఉన్నారు. నేను నా తాతయ్య, నానమ్మ, అమ్మమ్మలతో ఫోన్‌లో తెలుగులో మాట్లాడుతున్నాను. వాళ్ళు కూడా చాలా ఆనందంగా ఫీలయ్యారు. నా అక్క నన్ను చూసి తెలుగు నేర్చుకోవడానికి ఎంకరేజ్ అయ్యింది. థాంక్యూ తెలుగు బడి.



**ధృవ**
Sammamish

---



**వైష్ణవి సాయి అబ్బూరి**
Bothell

హాయ్! నా పేరు వైష్ణవి సాయి అబ్బూరి. నేను ఫెర్న్‌వుడ్ ఎలిమెంటరీ స్కూల్‌లో 1వ తరగతి చదువుతున్నాను. నాకు ఇష్టమైన విషయం కళ. నేను నా స్నేహితులతో ఎక్కువగా ఆడుతాను. నాకు ఇష్టమైన రంగు నీలం. నేను ఎప్పుడు నా కుటుంబాన్ని ఇష్టపడతాను. మా అమ్మ పేరు లక్ష్మి, నాన్న పేరు శ్రీనివాస్ మరియు హర్షిత్‌సాయి అనే సోదరుడు ఉన్నాడు. నేను ప్రతీది నా కుటుంబంతో కలిసి చేస్తాను. బొమ్మలతో ఆడటం నాకు చాలా ఇష్టం, నాకు పువ్వులు చాలా ఇష్టం. నాకు నా సోదరుడితో కలిసి ఆడటం ఇష్టం, నాకు ఇష్టమైన క్రీడ బాస్కెట్‌బాల్. ఉగాది అంటే తెలుగు కొత్త సంవత్సరం. ఉగాధి రోజున నాకు సాంప్రదాయ దుస్తులు ధరించడం ఇష్టం మరియు నాకు ఉగాది నిజంగా సరదా రోజు.

---


హాయ్! నా పేరు హర్షిత్ సాయి అబ్బూరి. నేను బేర్‌క్రీక్ ఎలిమెంటరీ స్కూల్‌లో 5వ తరగతి చదువుతున్నాను. నా అభిరుచులు క్రీడలు ఆడటం, ట్రాంపోలిన్ మీద దూకడం, వీడియో గేమ్స్ ఆడటం, చెస్ ఆడటం, నా సోదరునితో ఆడుకోవటం మరియు నా స్నేహితులతో ఆడుకోవటం నాకు ఇష్టం. నాకు ఇష్టమైన క్రీడ ఫుట్‌బాల్. నేను ఫుట్‌బాల్‌ను ఇష్టపడతాను మరియు నేను మంచిగా ఆడుతాను. నా కుటుంబ సభ్యులు అమ్మ లక్ష్మి, నాన్న శ్రీనివాస్ మరియు సోదరి వైష్ణవి. నేను మరియు నా కుటుంబసభ్యులు కలిసి సినిమాలు చూడటం ఇష్టం, కలిసి బోర్డు ఆటలు ఆడటం ఇష్టం నేను "కాటన్" ఎక్కువగా ఆడతాము. ఇది నిజంగా సరదా ఆట! నా అభిమాన తీపి గులాబ్ జామూన్, మరియు దీనిని తయారుచేయడంలో మా అమ్మ చాలా ఉత్తమంగా చేస్తుంది. ఉగాది అంటే తెలుగు కొత్త సంవత్సరం, ఉగాది రోజున రుచికరమైన ఉగాది పచ్చడి తింటాము. ఉగాది నిజంగా ఆహ్లాదకరమైన రోజు ఎందుకంటే మీరు స్నేహితులు, కుటుంబసభ్యులతో జరుపుకుంటారు.



**హర్షిత్ సాయి అబ్బూరి**
Bothell


తెలుగు బడి
దేశ భాషలందు తెలుగు లెస్స
Registrations are OPEN
Classes will start from September
Location
Online ZOOM Classes will start from Sep 2020
Balanandam
Level 1, Level 2, Level 3 & Level 4
Telugu Badi Academic Year 2020-2021
If you are passionate about teaching Telugu to the kids,
Please contact us at board@watsweb.org, literary@watsweb.org


Telugu Badi-Volunteers
Redmond
Babu Uppala
Deepa Bondugula
Hari Sakamuri
Shilpa Bongiri
Sravani Karanam
Bothell
Abhi Dodda
Durga Paladugu
Suma Sriramoju
Suneetha Nanda
Swetha Kayathi
Sammamish
Anil Kumar Ravada
Manjari Guturu
Sridhar Korla



# కష్టపడితేనే సుఖం వస్తుంది

అనగనగా ఒక దేశం, ఆ దేశానికి ఒక రాజు. ఆ రాజుకు కొడుకులు లేరు, దానితో తన తరువాత ఈ దేశానికి రాజును ఎంపిక చేయడానికి ఒక విధానాన్ని తెలిపి ఆ రాజు చనిపోయాడు. ఆ విధానం ప్రకారం ఆ రాజ భవంతి ముందు కట్టిన గంటను మ్రోగించిన వ్యక్తి రాజు అవుతాడు. అయితే అతని పదవీకాలం రెండేళ్ళే. ఆ రెండేళ్లు పూర్తికాగానే అతనిని ఆ దేశపు సరిహద్దుల్లో ప్రవహిస్తున్న గంగానదిని దాటించి, అటువైపున్న అడవిలో వదిలిపెడతారు. అక్కడున్న క్రూర మృగాలకు అతడు బలి కావలసి వస్తుంది.

ఈ విధానంలో కొందరు గంట మ్రోగించి రాజ్యం స్వీకరించి రాజులయ్యారు. కాని రెండేళ్ళ కాలం పూర్తి అయిన తరువాత అడవిలోని క్రూరమృగాలకు బలయ్యారు. మరో క్రొత్త రాజు అవసరమయిన సమయంలో ఒకరోజు గంట మ్రోగింది. మంత్రులు వెళ్లి చూడగా ఒక బిచ్చగాడు కనపడ్డాడు. "నేను రాజును కావాలనుకుంటున్నాను. అందుకే గంట మ్రోగించాను" అన్నాడు. అతడితో "రెండు సంవత్సరాల తరువాత ఏమి జరుగుతుందో తెలుసు కదా?" అన్నారు మంత్రులు. "తెలుసు" అన్నాడు. అతడికి రాజుగా పట్టాభిషేకం జరిపారు. రెండేళ్ళపాటు అతడు రాజ్యాన్ని పాలించాడు. గడువుకు నెలముందే మంత్రులు రాజుకు గుర్తు చేశారు. అతడికి ఏ భయం కలగలేదు. అంతకుముందు రాజులైనవారు భయపడి, పారిపోయే ప్రయత్నం చేసేవారు.

గడువు ముగిసిన రోజున రాజును నావలో తీసుకెళ్తూ మంత్రులు "మీకేమి భయం కలగడం లేదా?" అని అడిగారు. అప్పుడు రాజు వారితో "నేను రాజునైన రోజే భవిష్యత్తులో ఈ రోజు వస్తుందని ఊహించాను. అందుకే వేటగాళ్ళను పంపి క్రూరమృగాలను చంపడం లేదా పారిపోయేలా చేశాను. నిపుణులను పంపి చెట్లను కొట్టించి, ఇండ్లు నిర్మింప చేశాను. రైతులను పంపి వ్యవసాయ భూములు తయారయ్యేలా చేశాను. వ్యాపారులతో వ్యాపారాలు మొదలు పెట్టించాను. మనం ఆ ఒడ్డుకు చేరగానే అక్కడి ప్రజలు నన్ను రాజును చేస్తారు. అదికూడా శాశ్వతంగా" అన్నాడు. అతడు అన్నట్లే జరిగింది.

**నీతి :**

**సుఖం దొరికినప్పుడు ఒక ప్రణాళికతో కష్టపడితే**
**భవిష్యత్తు కూడా సుఖంగానే సాగిపోతుంది.**

## ఆకతాయి శిష్యుడు – అతి తెలివైన గురువు



గణపతి స్వామి ప్రతి ఊరు తిరుగుతూ తనకు తెలిసిన విషయాలను ప్రజలకు ప్రభోదించి, వారు ప్రేమతో ఇచ్చే దక్షణను ఆయన స్వీకరించేవారు. ఆ డబ్బులను మూటగట్టుకొని ఆయన బొడ్డులో దోపుకునేవారు. దీనిని గమనించిన ఒక ఆకతాయి ఎలాగైనా వాటిని కాజేయాలని పథకం వేశాడు. చెట్టు క్రింద సేదతీరుతున్న స్వామిని కలసిన ఆ ఆకతాయి, “అయ్యా, నన్ను మీ శిష్యుడుగా స్వీకరించారంటే, మీకు సేవలు చేస్తూ కాలం గడిపేస్తాను” అని వేడుకున్నాడు. అతని మాటలు నమ్మశక్యంగా అనిపించడంతో అంగీకరించిన గణపతి స్వామి సరే, ఈ జోలెను భుజానికి తగిలించుకో, వేరే ఊరికి వెళదాం అన్నాడు. తన పథకం పారినందుకు సంతోషించిన ఆకతాయి గణపతి స్వామి శిష్యుడిగా చేరిపోయాడు. ఇక అప్పటినుండి ప్రతిరోజు ఊరూరు తిరుగుతూ, రాత్రి వేళల్లో ధర్మసత్రాల్లో బసచేస్తూ, ఎవరి జోలెను వారు ప్రక్కన పెట్టుకొని నిద్రపోయేవారు ఆ గురుశిషులు. కొద్దిరోజులు గడిచిన తరువాత గణపతి స్వామి గాడ నిద్రలో ఉండగా ఆయన డబ్బుల మూటకోసం శిష్యుడు వెతికాడు. ఎంత వెదికినా కనిపించలేదు. చప్పుడు చేయకుండా స్వామిజీ జోలెను కూడా తీసి అంతా వెతికాడు. ఎక్కడా డబ్బుల మూట జాడ తెలియలేదు. “అబ్బా 9గురువుగారు చాలా గట్టివారే, డబ్బుల మూటను ఎక్కడో దాచిపెట్టి ప్రశాంతంగా నిద్రపోతున్నాడు” అంటూ మనసులో తిట్టుకున్నాడు ఆకతాయి శిష్యుడు.

మరుసటిరోజు స్నానంచేసి వచ్చిన గురువు గారి దగ్గర డబ్బుల మూట ఎప్పటిలాగే కనిపించేసరికి ఆశ్చర్యపోయాడు శిష్యుడు. ఆ రాత్రికూడా డబ్బుల మూట కోసం అంతటా వెతికి చూశాడు. కాని ఎక్కడా కనిపించలేదు. అలా ఎన్ని రోజులు వెతికినా డబ్బులమూట మాత్రం శిష్యునికి కనిపించలేదు. దీనితో విసుగు చెందిన ఆ దొంగ శిష్యుడు నేరుగా గురువు దగ్గరకు వెళ్ళి “అయ్యా, ఇలా ఊరూరు తిరుగుతూ ఎంత కాలం గడిపేది. ఏదైనా ఒక ఊరిలో స్థిరపడి, ఏదో ఒక పని చేసుకొని బ్రతకాలని అనిపిస్తున్నది. తమరు సెలవిప్పిస్తే వెళ్ళిపోతాను” అని అన్నాడు. తప్పకుండా వెళ్ళి ఎక్కడ జీవించినా మంచి బుద్ధితో నడుచుకో అని ఆశీర్వదించి పంపాడు. అయితే అలా వెళ్ళిన శిష్యుడు కాస్తా దూరం వెళ్ళి మళ్లీ వెనక్కి తిరిగి వచ్చాడు. “ఇప్పుడే వెళ్లి మళ్లీ ఇంతలోనే వచ్చేశావేంటి” అని ప్రశ్నించాడు స్వామి. మరేమి లేదయ్యా, చిన్న సందేహం తీర్చుకొని వెల్దామని మళ్లీ వచ్చాను అన్నాడు శిష్యుడు. ఏంటో అడుగు నాయనా? అన్నారు గురువుగారు. మరేమి లేదు స్వామి మీ మొలకు ఎప్పుడూ డబ్బుల మూట ఉంటుంది కదా! అది రాత్రిపూట కనిపించదేమిటి? ఎక్కడ దాస్తున్నారో తెలుసుకోవాలని ఆత్రుతగా వుంది చెప్పరూ? అన్నాడు. మొదట్లోనే నీ వాలకం అర్థమయ్యింది నాయనా...? ప్రతిరోజు రాత్రిపూట డబ్బులమూట కోసం నీ వెదుకులాటను ఒక కంట కనిపెడుతూనే ఉన్నాను. అందుకే నిద్రపోయేందుకు ముందుగా నా డబ్బుల మూటను నీ జోలెలోనే పెడుతూ వచ్చాను. మరుసటిరోజున నీవు లేచేందుకు ముందుగానే లేచి తీసుకొని నా జోలెలో పెట్టుకొనేవాడిని అని చెప్పాడు గణపతి స్వామి. “అలాగే?” ఆ: అని నోరెళ్ళబెట్టాడు దొంగ శిష్యుడు.

చూడు నాయనా ఇతరుల ధనాన్ని, వస్తువులను దోచుకోవాలని అనుకునేవాడు తన దగ్గరున్న వాటిని ఎప్పటికీ గ్రహించలేడు అని అన్నాడు గణపతి స్వామి. సిగ్గుతో తలవంచుకొన్న దొంగ శిష్యుడు “అయ్యా, నా తప్పు మన్నించండి, ఇకపై ఇలాంటి అపరాధం జరుగదు. ఎల్లకాలం మీతో ఉంటూ మీకు సేవలు చేస్తూ కాలం గడిపేస్తాను. ఇకపై ఇతరుల సొమ్ముకు ఆశపడను'' అంటూ ప్రాధేయపడ్డాడు. తప్పు తెలుసుకొని పశ్చాత్తాపడుతున్న శిష్యున్ని పైకిలేపి “ఇకనైనా బుద్ధిగా నడుచుకుంటే చాలు నాయనా పద ఇక ప్రక్క ఊరుకు వెళ్దాం” అని బయల్దేరాడు గణపతి స్వామి.

**నీతి : పరుల సొమ్ముకు, పరుల వస్తువులకు ఎన్నడూ ఆశపడరాదు.**


రచన : సిరశ

# బాలల చిత్రలేఖనం






రిన్ని (రన్విత వేల్పూరి)



## జొన్న పేలాలు :



**కావాల్సిన పదార్థాలు :**

1. 5 కప్పుల జొన్నలు 2. నూనె 2 టీ స్పూన్లు 3. ఆవాలు 1 టీ స్పూను 4. కరివేపాకు ఒక రెమ్మ 5. ఇంగువ పావు టీ స్పూను 6.పప్పులపొడి 2 టేబుల్ స్పూన్లు 7. పసుపు అర టీ స్పూను 8. కారంపొడి 1 టీ స్పూను 9. ఉప్పు తగినంత.

**తయారుచేయు విధానం :**

ముందుగా స్టవ్‌మీద బాణలి వేడిచేశాక, జొన్నపేలాలు వేసి రెండు మూడు నిమిషాలు వేయించి ఒక ప్లేటులోకి తీసుకోవాలి. అదే బాణలీలో కొద్దిగా నూనె వేసి కొద్దిగా నూనె వేసి, ఆవాలు వేసి చిటపటలాడించాలి. కరివేపాకు, ఇంగువ వేసి వేయించాలి. వేయించిన శనగపప్పును జతచేసి కొద్దిసేపు ఉంచాలి. పసుపు, మిరపకారం, ఉప్పు జతచేసి కొద్దిసేపు ఉడికించాలి. వేయించిన జొన్న పేలాలు, పప్పులపొడి జతచేసి సుమారు 2 నిమిషాల పాటు వేయించి దింపేయాలి. బాగా చల్లారాక గాలి చొరబడని డబ్బాలో నిల్వ చేసుకోవాలి. * * * * * *

## రోజ్ మిల్క్



**కావల్సిన పదార్థాలు :**

1. యాలకులు 5 2. సోంపు 11/2 టీ స్పూను 3. ధనియాలు పావు టీ స్పూను 4. మిరియాలు అర టీ స్పూను 5. పొద్దుతిరుగుడు గింజలు 1 టీ స్పూను 6. బాదం పప్పులు 50 గ్రాములు 7. బ్రౌన్‌షుగర్ 5 టేబుల్ స్పూన్లు 8. గులాబి రేకులు 3 టేబుల్ స్పూన్లు 9. రోజ్ వాటర్ 2 టేబుల్ స్పూన్లు 10. పాలు ముప్పావు లీటర్ 11. కుంకుమ పూవు చిటికెడు.

**తయారుచేయు విధానం :**

స్టవ్ మీద బాణలీ వేడయ్యాక యాలకులు, సోంపు, ధనియాలు, మిరియాలు, పొద్దుతిరుగుడు గింజలు, బాదం పప్పులను విడివిడిగా వేసి దోరగా వేయించాలి. తగినన్ని నీళ్ళల్లో రెండు గంటలు నానబెట్టాక మిక్సీలో వేసి మెత్తగా చేయాలి. బ్రౌన్‌షుగర్, గులాబి రేకులు, రోజ్‌వాటర్ జతచేసి మరోమారు మిక్సీ తిప్పి ఒక పాత్రలోకి తీసుకోవాలి. పాలు జతచేసి బాగా కలియబెట్టి, వడగట్టి గ్లాసులలో పోయాలి. గులాబిరేకులు, కుంకుమ పూవుతో అలంకరించుకోవాలి.



## ఖర్జూర లడ్డు

**కావాల్సిన పదార్థాలు :**

1. వేయించిన శనగపప్పు (పుట్నాల పప్పు) ఒక కప్పు
2. కర్జూరాలు పావు కప్పు (గింజలు తీసేయాలి)
3. ఎండు కొబ్బరి తురుము ఒక టేబుల్ స్పూన్.

**తయారుచేయు విధానం:**

వేయించిన శనగపప్పు, కర్జూరాలు మిక్సీలో వేసి మెత్తగా చేసి ఒక ప్లేటులోకి తీసుకోవాలి. ఈ మిశ్రమాన్ని కొద్ది కొద్దిగా చేతిలోకి తీసుకొని ఉండలుగా చేయాలి. ఎండుకొబ్బరి తురుములో దొర్లించాలి. కొద్దిగా ఆరిన తరువాత గాలి చొరబడని డబ్బాలో నిల్వ చేసుకోవాలి. ఇవి వారం రోజుల దాకా నిల్వ ఉంటాయి.

(ఇష్టమైన వారు రంగులను కూడా జతచేసుకోవచ్చు, తాజాగా ఎప్పటికప్పుడు చేసుకోవడం మంచిది.)

వాషింగ్టన్ తెలుగు సమితి

* * * * * *


# GOLD SPONSORS






# GOLD SPONSORS



## <u>పదవినోదం : 1</u>

సింగరాజు నటరాజు శర్మ, తిరుపతి, ఆంధ్రప్రదేశ్.

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | 3 | ■ | 4 | | 5 | | ■ |
| | ■ | | ■ | 6 | | | ■ | | ■ | 7 |
| 8 | | | ■ | | ■ | 9 | 10 | | ■ | |
| | ■ | ■ | 11 | | ■ | ■ | | ■ | 12 | |
| ■ | 13 | | ■ | ■ | 14 | | | | ■ | |
| ■ | | ■ | 15 | | | ■ | ■ | ■ | 16 | |
| 17 | | | | ■ | 18 | | | 19 | | ■ |
| | ■ | ■ | 20 | 21 | | ■ | ■ | | ■ | 22 |
| 23 | | 24 | ■ | | ■ | ■ | ■ | | ■ | |
| | ■ | 25 | | | ■ | ■ | ■ | | ■ | |
| 26 | | | ■ | 27 | | ■ | 28 | | | |

**<u>అడ్డం :</u>**


1. ఇది ఏ నామ సంవత్సరం? (5)
4. గొప్పదనం, సత్యభామ స్వంతం (4)
6. చూచుట (3)
8. ఈ బియ్యం ఆరోగ్యానికి మంచిది (3)
11. పేకల్లో విలువైన ముక్క (2)
12. ఇది పట్టడం కొందరికి అలవాటు (2)
13. అరుపు (2)
14. హోమద్రవ్యం చెదిరింది (4)
15. దృవప్రాంతంలో కనిపించేది (3)
16. ఎగరలేని పెద్ద పక్షి (2)
17. భగవంతుడు ఎత్తేది (4)
18. గొప్ప దాతల్లో ఒక్కడు (5)
20. భం భం భం (3)
23. ఆదిశంకరుల జన్మభూమి (3)
25. యాత్ర రూపు మారింది (3)
26. తిరగబడ్డ తోక (3)
27. నిమురులో ఋషి (2)
28. సనాతనములు పాటించేవి (4)

**<u>నిలువు :</u>**

1. శక్తిని పూజించేవారు (4)
2. శత్రువును (3)
3. చెన్నై పూర్వ నామం (3)
4. సంతోషమే (3)
5. జాతీయ బహుమతి పొందిన నవల "--మెట్టు" (3)
7. ఇది ఏ కాలం (5)
10. భూమి (3)
13. కృష్ణుడే (3)
14. సంరంభమే (4)
15. మొదలు (3)
16. జోడు తోడిది (2)
17. డెకరేషన్ (5)
19. వెనకనుంచి రజకస్థానం (3)
21. గుట్టు / ప్రసాదం / కోశము (4)
22. చిగుళ్ళు (4)
24. తమిళ వాగుడుకాయ తిరగబడ్డాడు (3)

## పదవినోదం : 2

సింగరాజు నటరాజు శర్మ, తిరుపతి, ఆంధ్రప్రదేశ్.



**అడ్డం :**

1. సృష్టించబడినది (4)
3. అల్పము (4)
7. ప్రాప్తి (2)
8. ఆడంబరము (3)
9. నివాసం, ఇల్లు (2)
12. కాటుక (3)
13. భాగములు, వరుసలు (3)
17. ప్రేమ, ఉత్సాహం (2)
18. పండుగ (3)
19. ఒకప్పటి నాణెం, దమ్మిడిలో సగం (2)
22. రోకలి (4)
23. ఆవాలు (4)

**నిలువు :**

1. సంతోషము, దు:ఖము (4)
2. సమయం (2)
4. నిధి (2)
5. విడువబడినవి (4)
6. పట్టణము, బస (3)
10. తేజము (3)
11. మృధువైనది (3)
14. పుట్టుమచ్చ (4)
15 ఒక నది (3)
16. బిడ్డలు (4)
20. ఆట (2)
21. యజమాని (ఆంగ్లములో) (2)

## మేషరాశి ఫలము : 2020-2021

**అశ్వని 1,2,3,4, భరణి 1,2,3,4, కృత్తిక 1**

ఆదాయం : 5
వ్యయం : 5
రాజపూజ్యం : 3
అవమానం : 1



మేషరాశి వారి ఈ గ్రహస్థితిని పరిశీలించగా సంవత్సరమంతయూ శుభాశభ మిశ్రమంగా ఉండును. సంవత్సర పూర్వార్థము పూర్తిగా అనుకున్న పనులన్నీయు నెరవేరి సంతోషముగా నుందురు. ఇంటియందు పుత్రసంతాన సౌఖ్యము కలుగును. నూతన ప్రయాణములు కలిగి విజయం పొందగలరు, విదేశీ ప్రయాణములు నెరవేరును. గృహనిర్మాణాధి కార్యక్రమములు నెరవేరును. నూతన వ్యక్తుల పరిచయము కలుగును, మానసిక ప్రశాంతత లభించును, రాజకీయ పదవీయోగము కలుగును.

సంవత్సర మధ్యకాలమందు అత్యంత నిరాశ కలుగును, పనులన్నీ ఆగిపోవును. దూర ప్రాంతములో నివశించు వారు తిరిగి వచ్చెదరు. ధన వ్యయము కలుగును, అనారోగ్యము కలుగును, శత్రుపీడ ఋణపీడ కలుగును, వ్యవసాయ పశు నష్టములు ఉద్యోగ భంగము కలుగును.

సంవత్సర ఉత్తరార్థమున కొత్త ఉత్సాహము కలుగును, ఆగిన పనులన్నీయు తిరిగి ప్రారంభమగును. వివాహాది శుభకార్యములు నెరవేరును, ధనలాభము కలుగును. ఆరోగ్యము, కీర్తిప్రతిష్ఠలు, దైవభక్తి పెరుగును. నూతన విద్యా ఉద్యోగ ప్రయత్నములు ఫలించును. పోలీసు కోర్టు కేసులయందు పురోగతి లభించును. గృహలాభము, భోజన సౌఖ్యం, బందు లాభము కలుగును. రైతులకు ఉత్తరార్థమున నిరాశ కలుగును, వ్యాపారులు నష్టములు ఎదుర్కొనక తప్పదు, నిరోద్యుగులకు పూర్వార్థము అనుకూలం, యన్.ఆర్.ఐ.లకు వ్యతిరేక ఫలము కలుగును.

## వృషభరాశి ఫలము : 2020-2021

**కృతిక 2,3,4,రోహిణి 1,2,3,4, మృగశిర 1, 2**

ఆదాయం : 14
వ్యయం : 11
రాజపూజ్యం : 6
అవమానం : 1



వృషభరాశి వారి ఈ గ్రహస్థితిని పరిశీలించగా సంవత్సరమంతయూ శుభాశభ మిశ్రమ ఫలితములు ఉండును. సంవత్సర ప్రారంభమునందు పూర్తిగా అనుకూల ఫలితములతో ఉత్సాహముగా నుందురు. తలిచిన కార్యక్రమములన్నీయు సత్వరం నెరవేరగలవు. భూ, గృహ నిర్మాణాది కార్యక్రమాలు ముందుకు సాగును. సంవత్సర మధ్యకాలమునందు అనారోగ్య పీడ కలుగును, తరచు వైద్యశాల దర్శనం, మనోవ్యాకులత పెరుగును, ఆదాయ వనరులు క్షీణించును, సంవత్సరాంతమున తిరిగి ఆరోగ్యం చేకూరును, బాధలన్నీ తొలగి సంతోషము కలుగును.

సంవత్సర ప్రారంభమును ధన, ధాన్యాభివృద్ధి, మిత్రలాభము, వివాహాది శుభకార్యములు సిద్ధించును. నూతన పదవీయోగము ఉండును, పుత్ర ప్రాప్తి కలిగి అనందముగా నుందురు. సంవత్సర మధ్యకాలమున అనారోగ్యం, మనోదు:ఖం, ఆర్థిక నష్టములు, దొంగల భయము, రాజ భయము కలుగును.

సంవత్సరాంతమునందు తిరిగి పూర్వవైభవము పొంది, ఆరోగ్యము సిద్ధించి మనోనిబ్బరము పెరుగును. శత్రువులు మిత్రులగుదురు, వస్తు వాహన లాభము కలుగును, స్వర్ణ రజిత ఆభరణ లాభము కలుగును, రాజ్యపూజిత కలుగును. విద్యార్థులకు, ఉద్యోగులకు ఉత్తరార్థము బాగుండును, రైతులకు, వ్యాపారులకు, బ్రహ్మచారులకు అనుకూలంగా నుండును, యన్.ఆర్.ఐ.లకు మిశ్రమ ఫలితములుండును.

## మిధునరాశి ఫలము : 2020-2021

**మృగశిర 3,4, అరుద్ర 1,2,3,4, పునర్వసు 1,2,3**

ఆదాయం : 2
వ్యయం : 11
రాజపూజ్యం : 2
అవమానం : 4



మిధునరాశి వారి ఈ గ్రహస్థితిని పరిశీలించగా సంవత్సరమంతయూ శుభాశభ మిశ్రమంగా ఉండును. సంవత్సర ప్రారంభమున సకల కార్యవిలంబము, మనోవ్యధ, అకాల భోజనము, అనారోగ్యం, తరచూ వైద్యశాల దర్శనం కలుగను. సంవత్సర మధ్యకాలమందు పురోగతి, మనోధైర్యం, మానసిక ఆనందము కలుగును, ఇంటియందు వివాహాది శుభకార్యములు జరుగును. సంఘ గౌరవము, కీర్తి ప్రతిష్ఠలు పెరుగును. ఆగిపోయిన పనులన్నీయూ తిరిగి ప్రారంభమగును, మనోసంతోషము, బంధుమిత్రాధులు సహాకరించెదరు, పోలీసు కోర్టు కేసులయందు అనుకూలత కలుగును. నూతన పదవీయోగ్యం రాజ్యపూజ్యత కలుగును, భూ, గృహా నిర్మాణాది కార్యక్రమములన్నీయు సిద్ధించును.

సంవత్సరాంతమున తరచూ ఆర్థిక నష్టములు కలుగును, సకల కార్యక్రమములు నిలిచిపోవును, భార్య పుత్ర కలహము, శత్రుపీడ పెరుగును, బంధుపీడ, స్త్రీ వివాదము, ఉద్యోగ భంగం, పదవీత్యాగం కలుగును. అకారణ కలహాములు, వాహన ప్రమాదములు కలుగును. విద్యార్థులకు, ఉద్యోగులకు అనుకూలం, ఉత్తరార్థమున రాజభయము, సస్పెన్స్లు కలుగును. వ్యాపారులకు, నిరుద్యోగులకు, బ్రహ్మాచారులకు అనుకూలముగా నుండును, యన్.ఆర్.ఐ.లకు మిశ్రమ కాలము, ఉత్తరార్థము కష్ట కాలము.

## కర్కాటకరాశి ఫలము : 2020-2021

**పునర్వసు 4, పుష్యమి 1,2,3,4, అశ్లేష 1, 2,3,4**

ఆదాయం : 11
వ్యయం : 8
రాజపూజ్యం : 5
అవమానం : 4



కర్కాటకరాశి వారి ఈ గ్రహస్థితిని పరిశీలించగా సంవత్సరమంతయూ శుభాశభ మిశ్రమ ఫలితములు ఉండును. సంవత్సర ప్రారంభమున సకల కార్యజయము, మనోధైర్యం కలిగి శత్రు జయము కలుగును, నూతన కార్యక్రమములన్నీయు సత్వరం నెరవేరును. వివాహాది కార్యక్రమములు, నూతన పథకములు సిద్ధించును, రాజకీయ పదవీయోగం, రాజపూజ్యత, మనోధైర్యం కలిగి అదిక ధన లాభము కలుగును. భూ, గృహ నిర్మాణాది కార్యక్రమాలు ముందుకు సాగును. మిత్ర సహకారం పూర్తిగా కలుగును, నూతన వాహన సౌఖ్యం, సంతాన సౌఖ్యం కలుగును.

సంవత్సర మధ్యకాలమందు సర్వకార్యములందు అధిక ధనవ్యయం, సర్వులతో కలహాము కలుగును, బంధుమిత్రులు శత్రువులగుదురు, కార్యక్రమములు, వివాహాది శుభకార్యములయందు వ్యతిరేకత వ్యక్తమగును. పదవీవియోగం, ఆరోగ్య సమస్యలు కలుగును. సంఘ గౌరవము తగ్గును.

సంవత్సరాంతమునందు మనోధైర్యము కలిగి ఆరోగ్యము సిద్ధించును, సకల కార్యసిద్ధి, సర్వకార్య జయము కలుగును. తలచిన కార్యక్రమములన్నీయు పూర్తగును. ఉత్తరార్థమునందు రైతులకు, వ్యాపారులకు, బ్రహ్మాచారులకు, విద్యార్థులకు, ఉద్యోగులకు అనుకూలంగా నుండును, యన్.ఆర్.ఐ.లకు అనుకూలముగా నుండదు.

## సింహారాశి ఫలము : 2020-2021

ఆదాయం : 14
వ్యయం : 2
రాజపూజ్యం : 1
అవమానం : 7



**మఘ 1,2,3,4, పుబ్బ 1,2,3,4, ఉత్తర 1**

సింహరాశి వారి ఈ గ్రహస్థితిని పరిశీలించగా సంవత్సరమంతయూ శుభాశభ మిశ్రమంగా ఉండును. సంవత్సర ప్రారంభమున అధిక ధనవ్యయము, ఋణపీడ, మనోవ్యధ, ఆర్థిక చిక్కులు, బ్యాంకులు, ఇతర ఆర్థిక లావాదేవీలయందు హటాత్తుగా సమస్యలు ఉత్పన్నమగుట, వస్తు వాహన వ్యయం, సర్వ కార్యములయందు నిలబాటు కలుగును. అనుకున్న పనులన్నీ ఆగిపోవును, ఆరోగ్య భంగము తరచూ కలుగుచుండును.

సంవత్సర మధ్యకాలమునందు అప్రయత్న కార్యసిద్ధి, ధనలాభము, సర్వకార్య జయము, మనోవాంఛాదుల ప్రాప్తి, ఇష్టసిద్ధి కార్యములయందు పురోగతి కలుగును. ఇంటియందు శునకార్యములు, నూతన వస్తు వాహనాలు, భూ, గృహ నిర్మాణాధి ప్రాప్తి కలుగును. నూతన దేవాలయ నిర్మాణ ఫలము, మిత్ర లాభము, పశు లాభము, బంధుపోషణ కలిగి కీర్తిప్రతిష్ఠలు కలుగును. నూతన పదవీయోగం సిద్ధించును. సంతాన ప్రాప్తి కలిగి ఇంటియందు మనోసంతోషము కలుగును.

సంవత్సరాంతమున స్వల్ప అనారోగ్యం, ఆర్థిక నష్టములను ఎదుర్కొనుట, దూర ప్రయాణములు వాయిదా పడుట, నూతన కార్యక్రమములు వాయిదా పడుట, ఆర్థిక సమస్యలు, ఆర్థిక భారము పెరిగి మనోదు:ఖము కలుగును. విద్యార్థులకు, ఉద్యోగులకు, నిరుద్యోగులకు రైతులకు, వ్యాపారులకు, బ్రహ్మచారులకు శుభఫలితము కలుగును. యన్.ఆర్.ఐ.లకు మిశ్రమ ఫలితములుండును.

## కన్యారాశి ఫలము : 2020-2021

ఆదాయం : 2
వ్యయం : 11
రాజపూజ్యం : 4
అవమానం : 7



**ఉత్తర 2,3,4, హస్త 1,2,3,4, చిత్త 1, 2**

కన్యారాశి వారి ఈ గ్రహస్థితిని పరిశీలించగా సంవత్సరమంతయూ శుభాశభ మిశ్రమ ఫలితములు ఉండును. సంవత్సర ప్రారంభమున విశేష లాభము, అప్రయత్న సర్వకార్యసిద్ధి కలుగును, మనోవాంఛలు నెరవేరి సంతోషము కలుగును, అన్ని కార్యములందు పురోగతి లభించును. నూతన వస్తువాహన ప్రాప్తి, రత్నాభరణ సంగ్రహము, నూతన దేవాలయ నిర్మాణ ఫలప్రాప్తి, పశులాభము, కీర్తి ప్రతిష్ఠలు కలుగును, నూతన రాజకీయ పదవీయోగం కలిగి పూర్వార్జిత ధనవృద్ధి కలుగును.

సంవత్సర మధ్యకాలమందు అకారణ కలహములు, మనోవ్యధ, భూ, గృహ నిర్మాణాది కార్యక్రమములు వాయిదా పడుట వివాహాది శుభకార్యములు నిలిచిపోవుట, పదవీ వియోగం, శత్రుపీడ, పోలీసు, కోర్టు కేసులు ఎదుర్కొనక తప్పదు. అగ్ని, జంతు, విషకీటక భయం కలుగును.

సంవత్సరాంతమున పరిస్థితులు చక్కబడి సర్వకార్యజయము, ఆరోగ్యము కలుగును. బందు, మిత్రలాభము, ధనలాభం, నూతన వస్తువాహన లాభం కలుగును. సంతాన ప్రాప్తి కలుగును. విద్యాభివృద్ధి, నూతన గృహనిర్మాణ ప్రాప్తి కలుగును. విద్యార్థులు, ఉద్యోగులు మిశ్రమ కాలము ఎదుర్కొనక తప్పదు. నిరుద్యోగులకు అనుకూలం, రైతులకు, వ్యాపారులకు, బ్రహ్మచారులకు మిశ్రమ కాలము, యన్.ఆర్.ఐ.లకు వ్యతిరేక ఫలితములతో తిరుగు ప్రయాణములుండును.

## తులరాశి ఫలము : 2020-2021

**చిత్త 3,4, స్వాతి 1,2,3,4, విశాఖ 1,2,3,4**

ఆదాయం : 14
వ్యయం : 11
రాజపూజ్యం : 7
అవమానం : 7



తులరాశి వారి ఈ గ్రహస్థితిని పరిశీలించగా సంవత్సరమంతయూ శుభాశభ మిశ్రమంగా ఉండును. సంవత్సర ప్రారంభమున అధిక ధన వ్యయము, మితిమీరిన ఖర్చులు కలుగును. దొంగలు, అగ్ని, రాజభయము కలుగును. అపనిందలు చోటుచేసుకొనును. ఇంటియందు శుభకార్యములన్నీయు నిలిచిపోవును. అనారోగ్యము కలుగును, నిరాశ నిస్పృహలకు లోనగుదురు. సంబంధములేని విషయములందు ధనము ఖర్చగును. ప్రయాణములందు అప్రమత్తత అవసరం కలుగును.

సంవత్సర మధ్యకాలమందు సకల కార్యజయం, సర్వకార్యసిద్ధి కలుగును. అనుకూల వాతావరణం ఏర్పడి, బంధుపూజ్యత, భూ, గృహ నిర్మాణాధి కార్యక్రమములు సఫలమగును. ఇంటియందు వివాహాది శుభకార్య సిద్ధి, కీర్తి ప్రతిష్ఠలు, అప్రయత్న ధన దాన్యములు కలుగును. నూతన వస్త్రాభరణ ప్రాప్తి, బంధుమిత్ర లాభము, సంఘమునందు గౌరవము, నూతన ఉద్యోగము, కొత్త ప్రాజెక్టుల రూపకల్పన, ధైర్యం, సుఖం కలుగును.

సంవత్సరాంతమున అపనిందలు చోటుచేసుకొనును, శుభకార్యములు నిలిచిపోవును, అనవసర ధనవ్యయము, ఆర్థిక సమస్యలు, మనోవ్యధ, ఆరోగ్యక్షీణత కలుగును, మనోధైర్యము సడలును. దొంగల భయము, అగ్ని భయము కలుగును. విలువైన వస్తు వాహన ఆభరణములు పోగోట్టుకుందురు, శారీరక మానసిక పీడ కలుగును. విద్యార్థులకు అనుకూలం, ఉద్యోగులకు అధికారుల వలన ఇబ్బందులు కలుగును. నిరుద్యోగులకు షనుకూల ఫలితములు జరుగును. బ్రహ్మచారులకు నిరాశ తప్పదు. రైతులకు, వ్యాపారులకు మిశ్రమ కాలము. యన్.ఆర్.ఐ లకు అనుకూల కాలము కాదు. వ్యతిరేక ఫలితములను ఎదుర్కొందురు.

## వృశ్చికరాశి ఫలము : 2020-2021

**విశాఖ 4, అనురాధ 1,2,3,4, జ్యేష్ఠ 1, 2,3,4**

ఆదాయం : 5
వ్యయం : 5
రాజపూజ్యం : 3
అవమానం : 3



వృశ్చికరాశి వారి ఈ గ్రహస్థితిని పరిశీలించగా సంవత్సరమంతయూ సర్వకార్యజయములు సిద్ధించును. సంవత్సర ప్రారంభమున తలచిన కార్యక్రమములన్నీయు దిగ్విజయమగును. అప్రయత్న కార్యసిద్ధి, అప్రయత్న ధనలాభము కలుగును. బంధు మిత్ర పూజ్యత కలుగును. నూతన ఉద్యోగ లాభము, రాజకీయ పదవీయోగం కలుగును. మనోవాంఛ సిద్ధించును, నూతన వస్తువాహన లాభం, సౌఖ్యం కలుగును. నూతన వస్త్రాభరణ ప్రాప్తి కలుగును. మనోతేజోవంతముగా నుండగలదు, శరీరపుష్టి, యజ్ఞకార్య సిద్ధి, పుణ్యతీర్థాది గమనము, వివావాధి శుభకార్యములు జరుగుట, సంఘములో సన్మాన సత్కారములు పొందగలరు. బంధుపోషణము, విద్యాలాభము, పురాధిపత్యము, భూలాభం, వ్యవసాయ వృద్ధి తప్పక కలుగును.

సంవత్సరములో అప్పుడప్పుడు మనోచింత, అకారణ కలహాము, అనారోగ్యం, వ్యాధిపీడ, భార్యాభర్తలమధ్య కలహము, వివాహాది ప్రయత్నములు హఠాత్తుగా ఆగిపోవును కాని మరల తిరిగి ముందుకు సాగును. పోలీసు కోర్టు కేసులయందు కొంత వ్యతిరేకత వ్యక్తమగును. విద్యార్థులకు అనుకూల కాలము, మంచి ర్యాంకులను పొందగలరు. ఉద్యోగులకు, నిరుద్యోగులకు, రైతులకు, వ్యాపారులకు ధనాదాయం కలుగును. బ్రహ్మచారులకు మిశ్రమ ఫలితము, యన్.ఆర్.ఐ. లకు పూర్తి అనుకూల కాలము.

## ధనురాశి ఫలము : 2020-2021

**మూల 1,2,3,4, పూర్వాషాఢ 1,2,3,4, ఉత్తరాషాఢ 1**

ఆదాయం : 8
వ్యయం : 11
రాజపూజ్యం : 6
అవమానం : 3

ధనురాశి వారి ఈ గ్రహస్థితిని పరిశీలించగా సంవత్సరమంతయూ శుభాశుభ మిశ్రమ ఫలము కలుగును. ఏలినాటి శని ప్రభావము కొంత తగ్గుటచే మిశ్రమ ఫలితములతో ఊరటగా నుండును. సర్వకార్య విఘ్నములతో సతమతమగుదురు. ఆరోగ్యము మందగించును. ఆర్థిక సమస్యలు ఎక్కువగును, మనోబలం తగ్గును, బంధుమిత్రాదులతో కలహ వాతావరణం ఉండును, జ్వర భయము, చోర భయము, అగ్ని భయము, రాజ భయము, ఋణపీడ కలుగును. సంవత్సర ప్రారంభమున కొంత ఊరటగా నుండును. మనోచింత తీరును, ఆలస్యము మీద కొన్ని పనులు నెరవేరును. ప్రయాణములందు కొన్ని పనులు నెరవేరును. శుభకార్యములు ఆలస్యముగా నెరవేరును. సంఘ గౌరవము పెరుగును. మాటకు విలువ పెరుగును, బంధుమిత్రులు సహాకరించగలరు. ఆరోగ్యము కొంత సిద్ధించును. ఇంటియందు వివాహాది శుభకార్యములయందు పురోగతి లభించును.

సంవత్సర మధ్యకాలమందున ప్రతి పనియందు వ్యతిరేకత, జ్వర పీడ, అనారోగ్యము, శతృపీడ కలుగును. పోలీసు, కోర్టు కేసులయందు వ్యతిరేక పవనములు వీచును. మన:శాంతి కరువై మనోవ్యధ పెరుగును. అతినిద్ర, అతి ఆకలి కలుగును. బంధుమిత్రులతో కలహాము, భూ, గృహ నిర్మాణాధి కార్యక్రమములు వాయిదా పడును. ధన నష్టము కలిగి మానసిక శక్తి క్షీణించును.

సంవత్సరాంతమున కొంత ఊరట లభించును. విద్యార్థులకు అతికష్టముమీద విజయం సాధించగలరు. ఉద్యోగులకు, నిరుద్యోగులకు, రైతులకు నిరాశ కలుగును. యన్.ఆర్.ఐ.లకు కష్ట కాలము, స్వదేశీ బాట పట్టక తప్పదు.

## మకరరాశి ఫలము : 2020-2021

**ఉత్తరాషాఢ 2,3,4 శ్రవణం 1,2,3,4, ధనిష్ట 1, 2**

ఆదాయం : 11
వ్యయం : 5
రాజపూజ్యం : 2
అవమానం : 6

మకరరాశి వారి ఈ గ్రహస్థితిని పరిశీలించగా సంవత్సరమంతయూ ఫలితములను ఎదుర్కొనక తప్పదు. తరచూ అనారోగ్య సమస్యలు చుట్టుముట్టును. మనోచింత పెరుగును. ప్రతి పనియందు వ్యతిరేకత కలుగును. శతృబాధ కలుగును, మిత్రులు కూడా శత్రువులవలె బాధించెదరు. బంధు దూషణ, ఋణపీడ, వ్యాధిపీడలతో మన:శాంతి కరువగును. ఆత్మవిశ్వాసం లోపించును, కఠిన సమస్యలు ఎదుర్కోవలసి వచ్చును. సమయానికి తగిన ధనము లేక సతమతమగుదురు. ఆర్థిక నిర్ణయములు కఠినముగా నుండగలవు. ధనదాన్య నష్టములుండును, భూ, గృహ నిర్మాణాది కార్యక్రమములు నిలిచిపోవును, ఇంటియందు వివాహాది శుభకార్యములు హఠాత్తుగా వాయిదా పడుట, భార్య పుత్ర కలహాము, వారి ఆరోగ్యము విషమించుట కలుగును. అధిక వడ్డీలకు ఋణము చేయవలసి వచ్చును. ఋణపీడ అధికమగును. శారీరక పటుత్వము తగ్గును. ప్రతి పనియందు వాయిదా పడుట జరుగును.

సంవత్సరాంతమున కొంత ఊరట కలుగును. ప్రయత్నించిన కార్యక్రమములన్నియూ ఆలస్యము మీద నెరవేరును. బంధుమిత్రులు సహాకరించెదరు. సంఘ గౌరవము పెరుగును, సంతాన లాభం కలుగును, ధనవృద్ధి, క్షేత్ర లాభము, తీర్థయాత్ర లాభము, వ్యవసాయ లాభం కలుగును. విద్యార్థులకు అనుకూలం. ఉద్యోగులకు కష్టకాలం, బ్రహచారులకు, నిరుద్యోగులకు మిశ్రమ కాలం, వ్యాపారస్తులకు, యన్.ఆర్.ఐ.లకు కష్ట కాలం. స్వదేశీ బాట పట్టక తప్పదు.

## కుంభరాశి ఫలము : 2020-2021

**ధనిష్ట 3,4, శతభిషం 1,2,3,4, పూర్వాభాద్ర 1,2,3**

ఆదాయం : 11
వ్యయం : 5
రాజపూజ్యం : 5
అవమానం : 6

కుంభరాశి వారి ఈ గ్రహస్థితిని పరిశీలించగా సంవత్సరమంతయూ శుభాశభ మిశ్రమ ఫలము కలుగును. ఏలినాటి శని ప్రభావము తప్పక కనబడును. సంవత్సర ప్రారంభమున అధిక ధనవ్యయము, అనవసర ఖర్చులు మీదపడును, అనారోగ్యము బాధించును, కుటుంబ సభ్యులమధ్య సఖ్యత లోపించి కలహ వాతావరణం ఉండును. వస్తు వాహన క్షయము కలగును. బ్యాంకు లావాదేవీలు, ఆర్థిక లావాదేవీలయందు సాంకేతిక సమస్యలు కలుగును. కార్యక్రమములన్నీయు ఆగిపోయి శత్రుపీడ కలుగును.

సంవత్సర మధ్యకాలమందు పునరుత్తేజము కలుగును. ఆర్థిక సమస్యలు నివారణ అయ్యి నూతన బలం కలుగును. వస్తు, వాహన, వస్త్రాభరణ లాభములు కలుగును, భూ, గృహ నిర్మాణాది కార్యక్రమములు ప్రారంభమగును. ఇంటియందు శుభకార్యములు నెరవేరును. పుణ్యక్షేత్ర సందర్శనము జరుగును. రాజ దర్శనము, పశులాభం, వ్యవస్యా లాభం కలుగును.

సంవత్సరాంతమున పరిస్థితులలో మార్పు కలుగును, ముఖ్యంగా ఏలినాటి శని ప్రభావం ఎక్కువగా ఉండుటచే వ్యతిరేక పవనము వీచును, అనారోగ్యము బాధించును, ధనవ్యయం పెరుగును, రాజకీయ వ్యతిరేకత కలుగును, ఆందోళనకు గురికాక తప్పదు. అతి నిద్ర,, అతి ఆకలి. శుభకార్యములు హఠాత్తుగా వాయిదా పడును. విలువైన వస్తువులు పోగొట్టుకుందురు. విద్యార్థులకు అనుకూలం, ఉద్యోగులకు, నిరుద్యోగులకు, బ్రహ్మచారులకు మిశ్రమ ఫలితము కలుగును. వ్యాపారులకు అనుకూలం కాదు. యన్.ఆర్.ఐ.లకు పూర్తిగా వ్యతిరేక కాలం.

## మీనరాశి ఫలము : 2020-2021

**పూర్వాభాద్ర 4 ఉత్తరాభాద్ర 4, రేవతి 1, 2,3,4**

ఆదాయం : 8
వ్యయం : 11
రాజపూజ్యం : 1
అవమానం : 2

మీనరాశి వారి ఈ గ్రహస్థితిని పరిశీలించగా సంవత్సరమంతయూ శుభాశుభ మిశ్రమ ఫలము కలుగను. నూతన కార్యక్రమములన్నియూ విజయవంతం అగును. కొత్త స్నేహితుల కలయికతో కొత్త ప్రాజెక్టులు ప్రారంభించగలరు. మనో వబలం పెరుగును. బంధుమిత్ర సహకారం పూర్తిగా లభించును, నూతన పదవీయోగం కలుగును. అప్రయత్న కార్యసిద్ధి, అప్రయత్న ధనలాభం కలుగును. శత్రుపీడ, ఋణపీడ సమసిపోవును. పుణ్యక్షేత్ర సందర్శనము కలుగును.

సంవత్సర మధ్యకాలమందు కొంత మిశ్రమ ఫలము కలుగును. ఆరోగ్య సమస్యలు బాధించును. రాజకీయ పదవీయోగం, ఉద్యోగ మరియు వ్యాపారములయందు వ్యతిరేకత కలుగును. వాహన ప్రమాదాలను ఎదుర్కొనవలసి ఉండును. వాహన క్షయం కలుగును. ఆరోగ్య సమస్యలు, మిత్ర ద్వేషం కలుగును.

సంవత్సరాంతమున కొంత అనుకూల కాలముగా ఉండగలదు. సర్వకార్య జయము, సర్వకార్య సిద్ధి, మనో నిశ్చింతయు పెరుగును. ధన దాన్య వృద్ధి, బంధుమిత్ర లాభము, సంతాన ప్రాప్తి, రాజగౌరవం, పుత్రోత్సాహము, కీర్తి లాభం, రాజకీయ పదవీ లాభం, వాణిజ్య వ్యాపార లాభం, వాహన లాభం, అపరిమిత ధనదాన్య వృద్ధి కలుగును. ఇంటియందు వివాహాది శుభకార్యములు జరుగును. విద్యార్థులకు మిశ్రమ ఫలితము కలుగను, ఉద్యోగులకు, నిరుద్యోగులకు అనుకూలం, బ్రహ్మచారులకు, రైతులకు విశేష సౌఖ్యం, యన్.ఆర్.ఐ.లకు శుభకాలం. నూతన ప్రాజెక్టులను రూపొందించెదరు.

# GOLD SPONSORS






# GOLD SPONSORS

SOUTHERN SPICE

INDIAN CUISINE

Innovating Investing Group

www.iigforyou.com

Join us now, explore the best opportunites with better ROI

Buy/Sell properties across United States and India


Stay connected @ *bit.ly/iigwa*

Phone: 425 633 2227

వాషింగ్టన్ తెలుగు సమితి

WATS

# వాషింగ్టన్ తెలుగు సమితి సంబరాల చిత్రమాలిక














Alluri Portraits by Mahender Alluri




Alluri Portraits by Mahender Alluri


Alluri Portraits by Mahender Alluri


వాషింగ్టన్ తెలుగు సమితి
WASHINGTON TELUGU SAMITHI
WATS - DIWALI - 2019
Alluri Portraits by Mahender Alluri
వాషింగ్టన్ తెలుగు సమితి
Washington Telugu Samithi


వాషింగ్టన్ తెలుగు సమితి
Washington Telugu Samithi


Alluri Portraits by Mahender Alluri


Alluri Portraits by Mahender Alluri
WATS




Alluri Portraits by Mahender Alluri


Alluri Portraits by Mahender Alluri


WATS
SANKRANTHI
SAMBARALU





Alluri Portraits by Mahender Alluri









Seattle Children's

M/S S-200, PO Box 5371, Seattle, WA 98145 Phone: 206-987-2153 www.seattlechildrens.org

**Donation Acknowledgement - Thank you for your generosity!**

Donor Information: Date: 12/21/19

Gift is from: (check one) ☐Individual ☐Company ☑Group ☐School ☐Guild ☐Child (age) ____

In Honor of: ____ In Memory of: ____

Donor Name(s): WASHINGTON TELUGU SAMITHI (WATS)

Contact Name: (if other than individual) Ram Paluri

Address: PO BOX # 3322, 1171, BELLEVUE WAY NE, [illegible]

City, State: BELLEVUE, WA Zip: 98004

E-mail (Optional): board@watsweb.org Phone #: 425-[illegible]

*Please retain this receipt to substantiate your donation. *A separate receipt for monetary donations will be mailed.*

Please note: We cannot accept handmade or used items as indicated in the shaded boxes below.

| Item | New | Handmade | Used | Item | New | Handmade | Used |
|---|---|---|---|---|---|---|---|
| Beanie Babies | ✓ | | | Crayons | ✓ | | |
| Books | ✓ | | | Hats | | | |
| Blankets or Quilts | ✓ | | | Movies DVD's | | | |
| Pillow Cases | | | | Music CD's | | | |
| Gift Cards - Card Value$ | | | | Stuffed Animals | ✓ | | |
| Girl Scout Cookies | | | | Event Tickets | | | |
| Clothing | | | | Toiletries | | | |
| Craft Kits | ✓ | | | Toys/Games | ✓ | | |
| Craft Supplies | ✓ | | | Video Games | | | |

Other: ____ * Cash/Checks: $ ____

If we are unable to use your donated items at Seattle Children's, they will still be put to good use. We will share them with our thrift stores or another local non-profit organization that serves people in our community.

No goods or services were provided in exchange for this donation. Please consult with your tax advisor regarding this donation and the requirements that must be met in order for it to qualify as a charitable contribution for federal income tax purposes. Tax ID: 91-1150019

OFFICE USE ONLY


Received by: (print) ____ ☐ Vol ☐ Via Mail ☐ Security ☐ Fnd/Guild

Entrance: River ☐ • Ocean Fl # ____ • Child Life ☐ • FRC ☐ • Bellevue ☐ • Other ____

Comments: ____ A B C D E

Card Sent ☐ Send Letter ☐ Send Certificate ☐ No Recognition Requested ☐ Data Base ☐

Donor Copy (Yellow) Office Copy (White) - Send to Volunteer Services RC.3.820





















SEATTLE WA 980

Many things make it possible for Seattle Children's to provide outstanding medical care to kids in our region. You are one of them.

We are so grateful that you recently made an in-kind donation to our Volunteer Office. Gifts of crayons, toys, blankets and other handmade items make an incredible impact in the lives of our patients and their families. These items offer comfort when kids need it most and help make the hospital feel more like home.

Thank you for your generosity. We are grateful that you are a part of the Children's community.

Sincerely,

Jeff Sperring, MD
Chief Executive Officer

Seattle Children's

US POSTAGE PITNEY BOWES

ZIP 98105 $ 000.35⁰
02 1W
0001380896 JAN 09 2020

ADDRESS SERVICE REQUESTED

Ram Paluri
P.O. Box 3322
Bellevue, WA
98004

# DIAMOND SPONSOR



# చిన్ననాటి సంగతులెన్నో గుర్తుకొచ్చె

గురుశ్రీ (గురునాథ్ దువ్వూరు) – సియాటెల్




చిన్ననాటి సంగతులెన్నో గుర్తుకొచ్చె -
బడికెళ్ళినా, గుడికెళ్ళినా
నమస్కారమే నా సంస్కారం



ఆటకెళ్ళినా, సంతకెళ్ళినా
జోళ్ళు ఎక్కడో విడిచిపెట్టి
కాళ్ళంతా కడుగబెట్టి
గడపలోన అడుగుబెట్టె

భోజనం ముందయినా
భోజనం తరువాతయినా
కాళ్ళు, చేతులు కడిగె
ఆకులోన భోంచేసె
ఆకునెత్తి భూమిలోన పాతిపెట్టె





స్నానాల గదులయినా
మురికిదొడ్లయినా
మైలు పెట్టేలయినా
బట్టలు ఉతుకుడయినా
పాత్రలు కడుగుడయినా
ఇంటికి దూరంగా పెరటిలోన జరిగె

వాతావరణం ఏదయినా
వారం, రోజు ఏదయినా
ఇళ్ళంతా నీటితోన కడిగె
ఇంటిముందు కళ్ళాపి జల్లె



పుట్టుకయినా, గిట్టుకయినా
కుటుంబమంతా కొన్నిరోజులు
సమాజానికి దూరంగా గడిపె

మోడర్నైజేషన్ వచ్చె, గ్లోబలైజేషన్ వచ్చె
షేకింగ్‌హ్యాండ్‌లు వచ్చె,
హగ్గింగ్ బగ్గులు వచ్చె
ఇంటిలోకే షూలు వచ్చె
అటాచ్‌డ్ బాత్‌లు వచ్చె
వాషింగ్‌మిషన్‌లు వచ్చె
డిష్‌వాషర్‌లు ఇంటిలోకి వచ్చె



కరోనా కల్లోలమొచ్చె
గతమంతా గుర్తు తెచ్చె
ఆ గతమే ఘనం అని తెలియజెప్పె

# పేపర్ ముక్కలు

రచన - శ్రీమతి బగ్గు జాహ్నవి

అప్పుడే స్నానం నుంచి వచ్చిన హర్ష బట్టలు వేసుకున్నాడు. అద్దం ముందు నిల్చోని తయారవుతున్నాడు. ఇంతలో వాళ్ళ అమ్మ లలిత గారు వచ్చారు. "అన్నీ ఆలోచించి ఈ పని చేస్తున్నావా?" అని ధీనంగా అడిగారు. చిన్నగా నవ్వాడు హర్ష. "అమ్మా-- మనం ఆల్రడీ వెళ్ళాలని నిశ్చయించుకున్నాము. మళ్ళీ వెళ్ళే ముందు ఈ ప్రశ్నలు ఏంటమ్మా?"

"ఒరేయ్! బయట క్యాబ్ వచ్చిందిరా! త్వరగా పదండి. అసలే టైంకి వెళ్ళలేకపోతే నాకు చాలా చిరాకు తెలుసు కదా." అంటూ హర్ష వాళ్ళ నాన్న ప్రసాద్ గారు బయటనుండి హడావుడి మొదలుపెట్టారు.

5 నిమిషాల్లో ముగ్గురు బయటపడ్డారు. ప్రసాద్ గారు తలుపుకు తాళం వేస్తూ "శుభం భవతు" అన్నారు. "అంతా మంచే జరుగుతుంది నాన్న పదండీ" అంటూ హర్ష భరోసా ఇచ్చాడు. "ఏం మంచో ఏమిటో? నాకు ఏమి అర్థం కావటం లేదురా!" నిట్టూర్చారు లలితా గారు.

బయట వెయిట్ చేస్తున్న కారులో అందరూ కూర్చున్నారు. "చెల్లి కూడా మనతో వస్తే బాగుండేదిగా నాన్న. అది వుంటే నాకు చాలా కంఫర్టబుల్‌గా ఉంటుంది. " ఆశపడ్డాను హర్ష. వద్దులేరా మామూలు విషయం ఐతే పరవాలేదు కాని ఇప్పుడు అక్కడ ఏమేమి మాట్లాడాల్సి వస్తుందో? చిన్నపిల్ల దానికి ఎందుకురా ఈ విషయాలన్నీ? కాలేజికి వెళ్ళింది కదా! ఏ సంగతి అది సాయంత్రం ఇంటికి వచ్చినాక మాట్లాడతాము కదా. తేల్చినట్టుగా చెప్పారు ప్రసాద్ గారు.

దానికి ఈ మధ్యన దూకుడు బాగా ఎక్కువైందండి. పోయిన నెలలో స్కూటి మీద ఇంటికి వస్తూ కాలికి ఎంత పెద్ద దెబ్బ తగిలించుకుంది! మీరు కొంచెం మందలిస్తూ ఉండాలి. లేకపోతే అది చేజారి పోతుంది." హెచ్చరించారు లలిత గారు. అలా ముగ్గురు హర్ష చెల్లి గురించి మాట్లాడుకుంటున్నారు. ఇంతలో కారు ఆగినట్లయ్యింది. "మీరు చెప్పిన ప్లేస్ వచ్చింది, హౌస్ నెంబర్ ఇదే కదా! దిగండి సర్" అన్నాడు కారు డ్రైవర్. "ఇదే! ఇదే! 12-87బి వాళ్ళు చెప్పిన ఇంటి నెంబర్ ఇదే! దిగండిరా... 10 నిమిషాల ముందే వచ్చాము. మంచిదిలే" ఆనందం వ్యక్తపరిచారు ప్రసాద్ గారు. "సరేలే ఏంమంచో ఏమిటో!" నిట్టూర్చారు లలితగారు.

ఆమె మాటలు ఏమాత్రం పట్టించుకోకుండా హర్ష "బిల్లు ఎంత?" అని అడిగి డ్రైవర్‌కు డబ్బులిచ్చాడు. అందరూ ఇంటిలోపలికి వెళ్ళసాగారు. ఇంతలో కృష్ణమూర్తిగారు ఎదురు వచ్చారు. "రండి! రండి! మీకోసమే చూస్తున్నాను" అంటూ కొంచెం నవ్వుతో కొంచెం ఇబ్బందిగా లోపలికి తీసుకెళ్ళారు. "కూర్చోండి హాల్లో సోఫా చూపిస్తూ అన్నారు. "సత్య! వాళ్ళు వచ్చారు ఇట్రా" లోపల వున్న తన భార్య సత్యవాణిని పిలిచారు.

సత్యవాణిగారు వస్తూనే ఒక ఇబ్బందికరమైన చిరునవ్వుతో "రండి! రండి! కూర్చోండి బాగున్నారా? ఏమి తీసుకుంటారు? కాఫీనా? టీనా?" అని కొంచెం తొందరపెట్టారు. సోఫాలో కూర్చుంటున్న తన అమ్మ నాన్నల వైపు చూశాడు హర్ష. ముగ్గురు ఒకరినొకరు చూసుకుంటున్నారు. "ఆంటీ, కొంచెం కూల్ వాటర్ ఇవ్వండి. అంతే! ఇంకేమి వద్దు" అన్నాడు నవ్వుతూ. సత్యవాణిగారు గబగబా లోపలికి వెళ్ళి స్వీట్స్ & స్నాక్స్‌తో ముందే సర్ది వుంచిన ట్రేతో పాటూ మంచినీళ్ళు తీసుకొని వచ్చారు. ప్రసాద్ గారు, హర్ష మంచినీళ్ళు తాగారు. లలిత గారు ఏమి ముట్టుకోలేదు. అందరూ నవ్వుతూ ఇబ్బందిగా ఒకరినొకరు చూసుకుంటున్నారు. "ఆంటీ, మాకు వాటర్ మాత్రమే చాలని చెప్పాను కదా. ఇవన్నీ ఎందుకు? వచ్చిన పని చూద్దామా" అంటూ గదిలోని నిశ్శబ్దాన్ని కదిలించాడు హర్ష. "అవుననుకోండి---" అని ఏదో అనబోయారు సత్యవాణిగారు. "సత్య.. వెళ్ళి అమ్మాయిని తీసుకురా" అని ఆవిడ మాటలను ఆపేశారు కృష్ణారావుగారు. "అవును, మీరే కరెక్ట్" అన్నట్లు తలవూపి లోపలికి హడావుడిగా వెళ్ళారు సత్యవాణి గారు.

"బుట్ట బొమ్మ బుట్ట బొమ్మ నన్ను సుట్టూకుంటివే... జిందగికే ఆటబొమ్మై జంట కట్టుకుంటివే".. అంటూ మా మ్యూజిక్ ఛానల్‌లో వచ్చే పాటను చూస్తూ వున్నారు అందరూ. సత్యవాణిగారు 10 నిమిషాల తర్వాత వచ్చారు. "ఇది జరిగే పని కాదు!" అన్నట్లుగా అందరివైపూ చూశారు. చాలా ఇబ్బందిగా తన భర్త కృష్ణమూర్తి గారి దగ్గరకు వెళ్ళి చెవిలో ఏదో గుసగుసలాడారు. కృష్ణమూర్తిగారు బాగా ఆలోచించి "ఇంతకుమించి మార్గం లేదు" అన్నట్లుగా తలవూపి ప్రసాద్ గారి దగ్గరకు వెళ్ళారు.

ఆయన కళ్ళలోకి ధీనంగా చూస్తూ " ఏమండీ, తప్పుగా అనుకోకండి మా అమ్మాయి ముందల అబ్బాయిని లోపలికి రమ్మని అంటుంది. వాళ్ళ ఇరువురికి నచ్చినట్లయితే తాను బయటకు వస్తాను అంటుంది. ప్రసాద్ గారు ఇదేమి ఛోద్యం అన్నట్లుగా హర్ష వైపు చూశాడు. హర్ష విషయం అర్థమైంది. ఏమి ఆలోచించకుండా లెగిసి పదండీ అని అన్నాడు. కృష్ణారావుగారు హర్షను వాళ్ళ అమ్మాయి గదిలోనికి తీసుకొనివెళ్ళి కుర్చోనిబెట్టి తిరిగి వచ్చేశారు.

హాల్లో నలుగురు పెద్దవాళ్ళు టి.వి. చూస్తూ మధ్య మధ్యలో ఒకరినొకరు చూసుకుంటూ ఉండిపోయారు. ఏది మాట్లాడితే ఏమైతుందో అని ఎవరూ ఎవరితో మాట్లాడుకోలేదు. హర్ష లోపలికి వెళ్ళి సుమారు 20 నిమిషాలు అవుతుంది. "నేను వెళ్ళి చూస్తాను" అని కృష్ణారావు గారు తన చేతిలోని వాచి చూసుకుంటూ లోపలికి వెళ్ళారు. ఇంకో పది పదిహేను నిమిషాలు గడిచాయి. హర్ష బయటకు వచ్చాడు. అతని మొహంలోని భావాన్ని బట్టి అంతా బాగానే వుందని ప్రసాద్‌గారికి అర్థమయ్యింది. "ఇలాంటి విడ్డూరాలు మనకు వద్దు త్వరగా పదరా" అన్నట్లు సోఫాలో కూర్చోబోతున్న హర్షను చూశారు లలితగారు. మరో రెండు నిమిషాల్లో కృష్ణారావు గారు తన కుమార్తె షాలినినీ తీసుకొచ్చారు. షాలిని చాలా ఒదుగుగా వెళ్ళి అమ్మా నాన్నల మధ్యలో కూర్చొంది. "నమస్తే అండీ అంటూ చేతులు జోడించి ప్రసాద్ గారి వైపు, లలిత గారి వైపు చూసి చిన్నగా నవ్వింది. బదులుగా వారు నవ్వారు ఇబ్బందిగా చూస్తూ. హాల్లో మళ్ళీ నిశ్శబ్ధం కమ్మింది. టి.వి.లో వచ్చే పాటలు తప్పితే, ఆ గదిలో మరోమాట వినపడటం లేదు. విషయం ముందుకు తీసుకువెళ్ళాలి కదా అని "అమ్మా! నాన్న! ఇంకా ఏమైనా మాట్లాడాలా"? అంటూ కదిలించాడు హర్ష. నువ్వు మాట్లాడావు కదరా... నీకు నచ్చితే మాదేముంది?" నిదానంగా అన్నారు కృష్ణారావు గారు. హర్ష ఏదో అనబోతుంటే షాలిని అడ్డువచ్చి అలా కాదు అంకుల్, నేను మీ అబ్బాయితో అన్ని విషయాలు డిటేయిల్‌గా మాట్లాడాను, ఇంటికి వెళ్ళాక మీరందరూ మాట్లాడుకొని ఏ సంగతి నిదానంగా నిర్ణయించుకోండి" అంది మొహమాటం లేకుండా. "పెళ్ళయిన తరువాత నా దారిలో వచ్చే పూలైనా, ముళ్ళైనా మీ అబ్బాయితో పాటు మీకు తగలవచ్చు. అన్ని ఆలోచించుకొని చెప్పండి మీకు ఈ సంబంధం నచ్చినట్లయితే మేము అర్థం చేసుకుంటాం. ఇందులో బాధ పడటానికి ఏమి లేదు". మనసులోని మాటను బయట పెట్టింది. "సరే సరే అమ్మా" అన్నారు ప్రసాద్ గారు కొంచెం జంకుతూ. ఇలాంటి సమయంలో ఒక అమ్మాయి ఇలా మాట్లాడటం కొత్తగా అనిపించింది తనకు. లలిత గారు మాత్రం షాలినినే చూస్తూ ఉన్నారు. తన కొడుకులాగా చామనఛాయ రంగు, మొహంలో తెలుగుతనం, కళ ఉట్టిపడుతున్నాయి. ఆ ఒక్క విషయం తప్పితే హర్షకు అన్నివిధాలుగా ఈ అమ్మాయి మంచి ఈడుజోడు. "ఏమనుకొని ఏమి లాభం"? అంటూ లోలోపలే చిగురించే ఆశలను తుంచివేశారు. "ఆంటీ... మీరు కూడా" అంది షాలిని తనవైపే చూస్తున్న లలితగారితో, "ఆ-- అలాగేనమ్మా" మొహమాటంగా సమాధానం ఇచ్చారు ఆవిడ. షాలిని తనవైపు చూసి, "ఇంక నేను లోపలికి వెళతాను" అన్నట్లు సైగ చేసింది. సత్యవాణిగారు తన భర్తవైపు ఒకసారి చూసి, షాలినిని లోపలికి తీసుకొని వెళ్ళారు. వచ్చినపని అయ్యింది కదా అని, "ఇంక మేము వెళ్తాం సార్" అంటూ లెగిశారు ప్రసాద్ గారు. "మంచిది ఏ సంగతి కబురు చేయండి" ధీనంగా సమాధానం వచ్చింది. "ఇంక నాతో ఈ విషయం గురించి ఏదైనా మాట్లాడాలంటే ఫోన్ చేయండి కావాలంటే మళ్ళీ కలిసి మాట్లాడుకుందాం". "పరవాలేదు అంకుల్" అన్నాడు హర్ష ఆయన అనుమానాలు తొలగిస్తూ. ఇంతకుముందు క్యాబ్ డ్రైవర్ ఇచ్చిన ఫోన్ నంబర్‌కు ఫోన్ చేశాడు ప్రసాద్‌గారు. "రావటానికి కుదురుతుందా?" అని అడిగారు. "దగ్గరే ఉన్నాను 10 నిమిషాల్లో వస్తాను సర్" అని బదులిచ్చాడు డ్రైవర్. చెప్పినట్లుగానే 10 నిమిషాల్లో డ్రైవర్ ఇంటి ఎదురుగా వచ్చి కారు ఆపాడు. ఇంతలో అందరూ ఒకరినుంచి ఒకరు సెలవు తీసుకుంటూ బయట నిల్చున్నారు. కారు ఎక్కేముందు హర్ష కృష్యారావు గారిని చూసి "డోంట్ వర్రీ అంకుల్ వస్తాను" అంటూ షేక్‌హ్యాండ్ ఇచ్చాడు. అందరూ కూర్చున్న తర్వాత, డ్రైవర్ వచ్చిన అడ్రస్‌కు దారి మళ్ళించాడు. 2 నిమిషాల మౌనం తర్వాత ప్రసాద్ గారు కదిలించారు. "ఏరా-- ఏమంటావు? హర్ష కిటికీ నుంచి బయటకు చూస్తూ వున్నాడు. తన సమాధానం ఇచ్చేలోపలే ఏమి అనేది లేదు. నేను ముందు చెప్పినట్లే ఈ సంబంధం మనకు వద్దు అని తేల్చేశారు లలితగారు. హర్ష బయటకు చూస్తూనే వున్నాడు. "అవున్రా అమ్మాయి నాకు బాగా నచ్చింది కాని ఇది ఎంతైనా మన వంశానికి సంబంధించిన విషయం తప్పు జరుగకూడదు అని ప్రసాద్ గారు కొంచెం కఠినంగా మాట్లాడారు. హర్షకు చివుక్కుమంది. అయినా కదలలేదు. "నీకు ఏమి తక్కువ? ఎన్నో మంచి సంబంధాలు వచ్చాయి. ఇంకా వస్తాయి. లోపాలు వున్న పిల్లతో ఈ లోకంలో పడలేము!" హెచ్చరించారు లలితగారు. ఆ మాటలకు అతను ఆశ్చర్యపడలేదు. అమ్మ ముందే బయటపడింది. నాన్న మాత్రం ఇప్పుడు బయటపడ్డాడు. ఇక ఇప్పుడు ఇద్దరినీ ఒప్పించాలి!

"అమ్మా, నాన్న నాకు షాలిని బాగా నచ్చింది. నేను ఆమెను పెళ్ళి చేసుకోవడానిక నిశ్చయించుకున్నాను. తన తీరు, తన గతం, తన విషాదం, తన పోరాటం అన్నీ నాకు నచ్చాయి". వాళ్ళ మాటలకు బదులిచ్చాడు హర్ష. అనుకున్న సమాధానమే అన్నట్లుగా నిట్టూర్చారు ప్రసాద్ గారు. "మనిషిని మంచితనానికి దూరం చేసే వంశంతో నాకు పనే లేదు నాన్న. షాలినికి జరిగింది అన్యాయం అది తనకు తెలిసి జరుగలేదు, తన అనుమతితో జరుగలేదు. అప్పుడు తన తప్పేంటి నాన్న? న్యాయంగా పోరాడింది, నిరూపించుకుంది, పెళ్ళికి ముందే నాకు అన్నీ వివరించింది. ఇంతకుమించిన మంచితనం ఏమి కావాలి?" ప్రశ్నలతో వాళ్ళను ఆలోచనలో పడేశాడు. "ఇంకా తన లోపం గురించి అంటారా, తనకు ఏ లోపం ఏ అంగవైకల్యం లేదు. నా వరకు తనకు ఒక దెబ్బ తగిలింది. ఆ దెబ్బ మానేవరకే శరీరానికి బాధ! మనసుకు తగిలిన గాయం నుంచి బయటకు రావడానికి సమయం పడుతుంది. దానికి నా వంతు సహాయం చేయడానికి నేను నిర్ణయించుకున్నాను. తన భాగస్వామిగా" కళ్ళు తెరుచుకుంటున్నాయా, కళ్ళు చెమర్చుకుంటున్నాయా? తెలియని ఆశ్చర్యములో మునిగిపోయారు హర్ష తల్లిదండ్రులు. "అమ్మా! మొన్న చెల్లికి దెబ్బ తగిలింది కదా! ఆ దెబ్బ మానకుండా తన కాలు తీసివేయాల్సి వస్తే లోపమని.. అంగవైకల్యమని.. నీవు చెల్లిని వదిలేస్తావా?" లలితగారి మొహం భయంతో, సిగ్గుతో ఎర్రగా మారిపోయింది. మరి మనం ఈ సంబంధం ఎందుకు వదులుకోవాలి?" "ఇక లోకం ఏదో అనుకుంటుంది, మన బంధువులు ఏదో అంటారు అంటావా... ఒక కుటుంబంగా మన అందరి బంధాలు గట్టిగా వుంటే బయటనుంచి వచ్చే ఏ తుఫాను మనల్ని కదలించదు, బాధించదు.

ఇంటిముందు కారు ఆగింది. హర్ష కొంచెం అలసటగా, చిరాకుగా దిగి వెనక్కి చూడకుండా వెళ్ళిపోయాడు. పరిస్థితి అర్థం చేసుకున్న ప్రసాద్ గారు కారు డ్రైవర్‌ను "బిల్లు ఎంత?" అని అడిగారు. "సార్... నాకు ఏ డబ్బులు వద్దు, మీ అబ్బాయి చాలా బాగా చెప్పాడు సార్, కొత్త తరం సార్ మనం వాళ్ళను చూసి చాలా నేర్చుకోవాలి సార్! బాబు పెళ్ళికి కబురు పెట్టండి సార్ భరాత్‌కు కార్లులు నేను సెట్ చేస్తాను. ఉంటాను సార్!" అంటూ డ్రైవర్ ముందుకు వెళ్ళిపోయాడు. ప్రసాద్ గారు, లలితగారు ఒకరినొకరు చూసుకున్నారు. లోపలికి వస్తూనే ప్రసాద్ గారు తన భార్యకు ఏదో పని చెప్పారు. "సరే!" అంటూ లలితగారు హాల్లోకి వెళ్ళి గూట్లోనుంచి ఒక ఫైలును తీసుకొచ్చారు. అందులోనుంచి ముందే కట్‌చేసి పెట్టుకున్న న్యూస్ పేపర్ ముక్కలను ప్రసాద్ గారికి చూపించారు. "అన్ని ముక్కలు ముక్కలుగా చింపి పడేయ్!" "ఒరే హర్ష! కృష్ణమూర్తి గారికి ఫోన్‌చేసి, పెళ్ళికి ముహూర్తాలు పెట్టించమని చెప్పు".

19 మార్చి 2017
నగరములో దుర్ఘటన షాలిని అనే 24 ఏళ్ళ మహిళపై అత్యాచారం. పోలీసుల వద్ద కేసు నమోదు చేసిన ఆమె తల్లిదండ్రులు

........................................................................
........................................................................
........................................................................

3 డిసెంబర్ 2018
న్యాయం జరిగింది.
మార్చి 2017లో జరిగిన అత్యాచారం కేసులో, షాలిని అనే మహిళ న్యాయస్థానంలో కేసు గెలిచింది. నిందితుడికి జీవిత కారాగార శిక్ష.

........................................................................
........................................................................
........................................................................

గత రెండు వారాలుగా ఈ పేపరు ముక్కలనే అటునుంచి ఇటు ఇటునుంచి చదివారు ఆవిడ. ఇక వాటిని చదివే అవసరం లేదు. వాటి ఆలోచనలే అవసరం లేదు. తన కొడుకు ఆదర్శ అభిప్రాయాలకు పొంగిపోయారు ఆవిడ. తన పెంపకానికి గర్వపడ్డారు. పట్టరాని ఆనందంతో ఆ పేపర్ ముక్కలన్నీ చింపి వేశారు లలిత గారు! రాబోయే పెళ్ళి పనుల గురించి ఆలోచనలో పడ్డారు.

# వాషింగ్టన్ తెలుగు సమితి వారి ఆధ్వర్యంలో
# కరోనా సమయంలో ఫేస్ మాస్క్ల పంపిణీ కార్యక్రమం




















# వాషింగ్టన్ తెలుగు సమితి వారి ఆధ్వర్యంలో కర్నూలు నందు గల కీర్తన అనాధ శరణాలయముకు వాటర్ ప్యూరిఫైర్ పంపిణీ కార్యక్రమం



## కీర్తన అనాధ శరణాలయంకు సమితి వాటర్ ప్యూరిఫేర్

ప్రజాసంచలనం న్యూస్ కర్నూలు : కర్నూలు స్థానిక సంతోష్ నగర్ నందు గల కీర్తన అనాధ శరణాలయం కు వాషింగ్టన్ తెలుగు సమితి వారి సహకారంతో 22000/- విలువ గల వాటర్ పూరి ఫేర్ ను ఆయుష్మాన్ భవ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కర్నూలు 4 టౌన్ పెనుగొండ శేషయ్య గారు మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమానికి సహకరించిన నటువంటి వాషింగ్టన్ తెలుగు సమితి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే ఆయుష్మాన్ భవ అధ్యక్షుడు శివారెడ్డి వర్లేటి గారు మాట్లాడుతూ గడిచిన 15 సంవత్సరాలనుండి వాషింగ్టన్ తెలుగు సమితి వారు దేశం కాని దేశం లో కూడా మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా గా ఎన్నో కార్యక్రమాలు చేస్తూ,అలాగే తెలుగు జాతి కోసం ప్రత్యేకంగా తెలుగు బడిని ఏర్పాటుచేసి తెలుగు భాష గొప్పతనాన్ని ప్రపంచానికి తెలుపుతూ,ఇంకా సేవే పరమావధిగా భారతదేశంలో కూడా ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ దేశం కోసం వారు చేస్తున్న కృషిని కొనియాడుతూ ఇటువంటి సేవ కార్యక్రమాలు ముందుందు మరెన్నో నిర్వహించాలని తెలుపుతూ ఇంత మంచి



కార్యక్రమానికి సహకరించి నటువంటి వాషింగ్టన్ తెలుగు సమితి అధ్యక్షుడు షకీల్ భాష గారికి మరియు వారి బోర్డ్ సభ్యులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రదీప్ కుమార్ రెడ్డి,నవీన్,పవన్ కుమార్ రెడ్డి, , రవి కిరణ్,ఉదయ్,సాయి కుమార్ రెడ్డి,అభిషేక్,శ్రీను,అరుణ్ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం గా నిర్వహించారు.

# వాషింగ్టన్ తెలుగు సమితి వారి ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కావలి మండలంలో మన్నంగి దిన్నె ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వాటర్ ప్యూరిఫైర్ పంపిణీ కార్యక్రమం




## పాఠశాలకు నీటిశుద్ధి యంత్రం బహూకరణ



నీటిశుద్ధి పరికరం వితరణలో ఎంఈవో శ్రీధర్

కావలి రూరల్, ఫిబ్రవరి 20: కావలి రూరల్ మండలం మన్నంగిదిన్నె ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు గురువారం దాతలు నీటిశుద్ధి యంత్రం బహూకరించారు. ముఖ్య అతిథిగా ఎంఈవో శ్రీధర్ నీటి శుద్ధి పరికరాన్ని ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ.వి. రత్నం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంఈవో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు అందించాలన్న ఉద్దేశంతో ప్రవాసాంధ్రులు, వాషింగ్టన్ తెలుగు సమితి 2019 బోర్డు అధ్యక్షుడు పాలూరి శ్రీరామ్, మిత్రబృందం నీటిశుద్ధి పరికరం బహూకరించటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ వెన్నెల, పీసీ ...



**కావలి**

## పాఠశాలలకు నీటి శుద్ధి పరికరాల వితరణ

దగదర్తి, న్యూస్‌టుడే : గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు వాషింగ్టన్ తెలుగు సమితి కృషిచేస్తోందని ఎంఈవో భాస్కర్ తెలిపారు. శుక్రవారం ఆ సమితి సభ్యులు మండల రిసోర్స్ కేంద్రానికి నీటి శుద్ధి పరికరాలను అందించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ వాషింగ్టన్ తెలుగు సమితి అధ్యక్షుడు పాలూరి రామ్, బోర్డు సభ్యులు మండలంలోని మబ్బుగుంటపాలెం, బోడగుడిపాడు(ఎస్సీ), చెన్నూరు(హెచ్ డబ్ల్యూ), ఉలవపాళ్ళ(ఎడబ్ల్యూ) పాఠశాలకు ఇవ్వారన్నారు. మేర్, శ్రావణ్ కుమార్ ఉపాధ్యాయులు పవన్‌కు పాల్గొన్నారు.



నీటి శుద్ధి పరికరాలను స్వీకరిస్తున్న ఎంఈవో

# వాషింగ్టన్ తెలుగు సమితి వారి ఆధ్వర్యంలో సంతబొమ్మాళి మండలం సవరపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వాటర్ ప్యూరిఫైర్ పంపిణీ కార్యక్రమం



## పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్ వితరణ



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 15: మండలంలోని సవరపేట ఎంపీ యుపీ పాఠశాలకి 20 వేల రూపాయలు విలువైన " కెంట్ వాటర్ ప్యూరి ఫైర్ " ను అమెరికాలోని " వాషింగ్టన్ తెలుగు సమితి " వితరణగా అందించారు. సవరపేట గ్రామ వాస్తవ్యులు రిటైర్డ్ ఎస్సై రెడ్డి రామమూర్తి కుమారుడు రెడ్డి మధుబాబు వాషింగ్టన్ తెలుగు సమితిలో సభ్యునిగా ఉన్నారు. ఆయన కృషితో ఈ నీటిని శుద్ధి చేసే పరికరం సవరపేట పాఠశాలకు అందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు రెడ్డి రామమూర్తి కుటుంబానికి ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రెడ్డి సూరిబాబు, పల్లి అప్పన్న, ఎస్ . హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వాషింగ్టన్ తెలుగు సమితి వారి ఆధ్వర్యంలో వినుకొండ హనుమాన్ నగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వాటర్ ప్యూరిఫైర్ పంపిణీ కార్యక్రమం

## వాషింగ్టన్ తెలుగు సమితి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు







# వాషింగ్టన్ తెలుగు సమితి వారి సహకారంతో ఆయుష్మాన్‌భవ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమం



# WATS CAMPING - 2019















WATS CAMPING

On Friday me and my Family went to camp. in luch i Ate curd rice. i had lolipoes. in dinner. I had so much fun At camp i Am G IS Thatve Da Come to CAMP CAMP is the Best? i won the kite competition. i Flew. But i had help From my Parents. love WATS CAMPING

From,
Nikki

WATS camping @ Fort Flagler
07/12/2019

Camping at Fort Flagler was an incredible experience. A couple of my favorite things were the bunk beds and the games they conducted. I really enjoyed games such as Musical Chairs and my most favorite was to play Coco! My family and I really enjoyed the delicious food and the fact that we didn't have to cook for two days. It was also new and relaxing to not use electronics the entire two days. I already miss this great experience, and I am looking forward to revisiting Fort Flagler next year! I loved this camp a lot!

Srihitha Vemuru


WATS Camping 2019

When I was at camping I did a lot of stuff. On saturday I played chocca and musical chairs. After lunch me and my friends played on the tire swing. In the evening we all flew kites. My kite flew really high, it was really fun. After the kites we had dinner. When I finished dinner me and my friends helped with the smores. Every one sat around the campfire, some people also sang songs. I had a really fun time at camping.

- Pujya Dornadula


# KARTHIK PAINTINGS









# PAINTINGS









## జవాబులు :

### పదవినోదం : 1

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 క | ల్పి | 2 త | ము | | 3 స | 4 లి | క | 5 ము |
| ల్లో | | రి | | 6 ప | | జ్జ | | క్త |
| 7 ల | బ్ధి | | 8 ప | టా | రం | | 9 గీ | ము |
| ము | | 10 ఓ | | రం | | 11 మే | | లు |
| | 12 కం | జ | లం | | 13 వం | తు | లు | |
| 14 కా | | స్సు | | 15 గా | | వు | | 16 ని |
| 17 ల | లి | | 18 జా | త | ర | | 19 కా | సు |
| క | | 20 ఖే | | మి | | 21 బా | | వు |
| 22 ము | స | ల | ము | | 23 సా | సు | వు | లు |



### పదవినోదం : 2

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 శా | ర్వ | 2 రి | నా | 3 మ | | 4 ఆ | భి | 5 జా | త్యం | |
| క్తే | | పు | | 6 ద | ర్శ | నం | | రు | | 7 క |
| 8 యు | నా | ని | | రా | | 9 దం | 10 పు | డు | | లి |
| లు | | | 11 ఆ | సు | | | డ | | 12 కా | కా |
| | 13 కే | క | | | 14 స | లు | మి | ధ | | ల |
| | శే | | 15 ఆ | రో | మా | | | | 16 ఈ | ము |
| 17 అ | వ | తా | రం | | 18 రం | తి | దే | 19 వు | డు | |
| లం | | | 20 భం | 21 భం | భం | | | రే | | 22 ప |
| 23 కా | ల | 24 డి | | డా | | | | లి | | ల్ల |
| ర | | 25 యా | త | ర | | | | క | | వా |
| 26 ము | ల | వా | | 27 ము | ని | | 28 ఆ | చా | రా | లు |

# మన రోజూ జీవితంలో కరోనా వైరస్ వ్యాపించడానికి అవకాశం ఉన్న ప్రదేశాలు




## ప్రయాణ సమయంలో కోవిడ్ - 19 గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు

### ప్రయాణానికి ముందు




వెళ్ళదలచుకున్న ప్రదేశంలో కోవిడ్-19 వలన ప్రమాదం ఏ స్థాయిలో ఉందో WHO అందించే సమాచారం ద్వార ముందే తెలుసుకోండి.



వృద్ధులు, డయాబెటిస్, గుండె, ఊపిరితిత్తుల వ్యాధులున్నవారు కోవిడ్-19 వ్యాపిస్తున్న ప్రదేశాలకు వెళ్ళకుండా ఉండడమే మంచిది.



ప్రయాణికులు కోవిడ్-19 గురించి ఆరోగ్య అధికారులనుండి ధ్రువీకృత సమాచారం తెలుసుకొంటే మంచిది.


★WHO: ప్రపంచ ఆరోగ్య సంస్థ



ప్రయాణించేటప్పుడు

తరచు చేతులు కడుగుతూ ఉండండి తుమ్ములు, దగ్గుతో బాధ పడే వారికి కనీసం ఒక మీటరు దూరంగా ఉండండి.

ప్రయాణములో అస్వస్థతకు గురైనట్లయితే ఏంచేయాలో ఎవరిని కలవాలో ముందే తెలుసుకుని ఉండడం మంచిది.



ప్రయాణములో ఎక్కడ దిగాలో, ఎక్కడ దిగకూడదో మొదలైన విషయాలపై అధికారులు విధించిన ఆంక్షలను తప్పక పాటించాలి.



## AFTER TRAVEL



రెండు వారాలపాటు ఆరోగ్యములో కలిగే మార్పులను గమనించుకోవాలి. శరీర ఉష్ణోగ్రత ను రోజుకు రెండుసార్లు నమోదు చేసుకోవాలి.





ఆరోగ్యంలో కాని శరీరఉష్ణోగ్రతలో కాని ఏమాత్రం మార్పులు కనిపించినా వెంటనే మీ అస్వస్థత గురించి, మీరు ప్రయాణించిన ప్రదేశాలగురించి సమాచారం వైద్యాధికారులకు తెలియ చేయండి.



**ఇంట్లోనే ఉండండి. వీలైతే ఇంటినుండే పనిచేయండి.**

మీకు రోగలక్షణాలు ఏవైనా కనిపిస్తే ఇంట్లోనే ఉండండి. మీరు ఆరోగ్యంగా ఉన్నా ఇంటినుండి పనిచేయగలిగే వీలుంటే ఇంటినుండే పనిచేయండి.

## చేతులు కడుక్కోవడానికి సరైన మార్గం





చేతులు నీటితో తడిపి సబ్బు పెట్టాలి





అరచేతులను సబ్బు నురగతో కడగాలి





రెండు చేతుల వెనుకభాగంలో వెళ్ళ మధ్యలో శుభ్రపరుచుకోవాలి





రెండు చేతుల బొటని వేలును శుభ్రపరుచుకోవాలి





గోళ్ళను అరచేతి పై రుద్దుతూ శుభ్రపరుచుకోవాలి






రెండు చేతుల మణికట్టు భాగాన్ని కూడా శుభ్రపరుచుకోవాలి






మంచినీటితో చేతులను కడుక్కోవాలి



**STAY HOME**
**STAY SAFE**

**వాషింగ్టన్ తెలుగు సమితి**
**కార్యవర్గ సభ్యులు**

**సర్వేజనా సుఖినోభవంతు**


DIAMOND SPONSOR
At the heart of Quality & Goodness
DOORSTEP DELIVERY
24x7 ONLINE SHOPPING
MOST TRUSTED INDIAN STORE
Apna Bazar
Fresh Produce • Groceries • Organic
BELLEVUE | BOTHELL | KENT | SAMMAMISH
contact@apnabazarstores.com
apnabazarstores.com
Entire Apna Bazar Store Online
FREE SAME DAY DELIVERY
Delivery As Fast As 2 Hours
Free In-Store Pick Up
CUSTOMER SATISFACTION 100% GUARANTEE
Satisfaction Guaranteed

# DIAMOND SPONSOR




## Suveen Vuppala

**Professional Realty Services, Inc.**

**Successfully closed/listed hundreds of homes, in the Puget Sound area for the last 12 years. One of the Top roducers of Seattle area !!!!**

Your happiness is the measure of our success.



Seattle : Bellevue : Redmond : Bothell

If you are looking to buy/sell a home in the Eastside or Greater Seattle area, I can help you with that.
**Residential/New construction/Rentals/Short sale/REO/Commercial specialist**
Call or email for special incentives and credits.

Kirkland : Issaquah : Sammamish : Renton

**Suveen Vuppala** E-mail : suveenv@gmail.com Phone | 425-445-4604

**We only take 0.5% of commission. Full service broker team. We negotiate better!!!**